మనం
చిత్తూరు-నెల్లూరు-కడప
మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు : 16

న్యూ ఇయర్ సంబరాలపై
ధరల వేటు

- జనాల జేబులు ఖాళీ...అమ్ముడుపోని కేకులు, మిఠాయిలు
- అదే బాటలో పూలదండలు, బుకేలు, గ్రీటింగ్‌లు
- దేవుని సన్నిధిలో గడిపిన జిల్లా వాసులు
- కొత్త సంవత్సరం వచ్చినా ఆర్థిక మాంద్యం ప్రభావం



నెల్లూరు బ్యూరో, మనం న్యూస్, జనవరి 01: నూతన సంవత్సరం వచ్చిందే కాని సామాన్య ప్రజానీకం సంబరాలు చేసేందుకు వెనుకడుగు వేశారు. పెరిగిన ధరలు, నోట్ల రద్దు ప్రభావం, జిఎస్‌టి అమలు అన్నీ కలసి బీద, బిక్కిలను అతలాకుతలం చేశాయి. గత పదేళ్లలో ఇటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎన్నడూ చవిచూడలేదు. కేంద్ర ప్రభుత్వంలో నరేంద్రమోడీ ప్రధాన మంత్రిగా పీఠమెక్కినప్పటి నుంచి వివిధ ఆర్థిక సంస్కరణలను దేశ ప్రజలపై రుద్దుతున్నారని, వాటి ఫలితమే ఆర్థిక లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. పండుగ వచ్చిందంటే వందో, రెండొందలో తీసుకెళితే సంచికి సగాటికి నిత్యావసర వస్తువులతో వినియోగదారులు సంతోషంగా వుంటారు. కాని చింతపండు కొండెక్కింది. కొనలేని దుస్థితి. కిలో రూ.250లు ధర పలుకుతోంది. టమోటా తప్ప అన్ని కూరగాయాలు భగ భగమంటున్నాయి. ఇక ఏం కొనాలో... ఏం తినాలో... తెలియక సామాన్యుడు ఆలోచనలో పడిపోయాడు. వాటర్‌క్యాన్ కూడా రూ.20లు చెల్లిస్తే కాని దాహం తీరదు. ఎన్టీఆర్ జలసిరి అమలు చేస్తామన్న తెలుగుదేశం పార్టీ ఎన్నికలు మరో సంవత్సరం కాలం గడువు వున్నప్పటికీ ఆ ఊసే మరచిపోయారు. జనాలెట్టపోతే మాకేంటి.. నీరు-చెట్టు పనుల మాటున పార్టీ నాయకులకు, వారి అనుయాయులకు ఎంత సొమ్ము గిట్టుబాటు అయ్యింది అనేది మాత్రమే చూసుకుంటున్నారు. మరి జనాల సమస్యలు పట్టించుకునేది ఎవరు..? పెరిగిన కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలపై పట్టించుకునే నాయకుడు ఎవరు..? పెరిగిన ధరల మధ్య సామాన్య జనులు నానా అవస్థలు పడుతున్నారు. చంద్రన్న కానుక అంటూ ఇచ్చే సరుకులు ఎవరినీ ప్రభావితం చేయలేకపోతున్నాయి. గతంలో ప్రతి నెలా కిలో నూనె, 5 కిలోల గోధుమలు, కిలో చక్కెర, బియ్యం, కిరోసిన్, రేషన్ దుకాణాల ద్వారా అప్పటి ప్రభుత్వం సరఫరా చేసేది. ఇప్పుడవన్నీ రేషన్ దుకాణాలలో పంపిణీ చేయడంలేదు. కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారు. ఆ బియ్యం కూడా ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాల నుంచి దొడ్డిదారిన వచ్చిన నాసిరకం బియ్యాన్ని పౌరసరఫరాల శాఖవారు రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తున్నారు. నిరుపేదలు వాటిని వండుకోలేక రూ.10ల చొప్పున తిరిగి అమ్మివే స్తునానరు. ఇదీ... రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం. ఇలా వుంటే కొత్త సంవత్సరం వేడుకలు ఎలా మిగతా 2లో

గండికోట పర్యాటకం
కాగితాలకే పరిమితం..!

- ఎంపిక చేసిన ఇళ్ళల్లో అదనపు సౌకర్యాలు
- రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు



కడప,జనవరి1, మనం బ్యూరో న్యూస్ :గండికోటను బృహత్తరంగా తీర్చిదిద్దుతామని ప్రత్యేక నిధులు వెచ్చిస్తామని, అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తయారు చేస్తామని రెండేళ్ళ క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు నిజమవుతాయని జిల్లా వాసులు ఆశించారు. గండికోట వద్ద పెన్నా లోయ అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్‌ను పోలి ఉందని, అదే స్థాయిలో అక్కడి మాదిరి గాజువంతెన నిర్మిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. కానీ క్షేత్ర స్థాయిలో ఆశించిన అభివృద్ధి పనులు సాధ్యం కావడం లేదు. ప్రకటనలకు, ప్రతిపాదనల కాగితాలకు పరిమితం అవుతున్నాయి. ప్రభుత్వ పాలకులు మారుతున్నా శిథిల భవనాలు, పిచ్చి మొక్కల మధ్యన కట్టడాలు కళావిహీనంగా కనిపిస్తూ చూపరులకు ఆవేదన కలిగిస్తాయి. అభివృద్ధి పనులు నెలలతరబడి కాగితాలకే పరిమితం అయ్యాయి. రోడ్డు నిర్మాణం మాత్రం అరకొరగా జరిగింది. చివరకు గండి కోట ఉత్సవాల నిర్వహణపరంగానూ, నిర్లక్ష్యం కనిపించింది. తొలి ఏడాది మినహా గతేడాది మిగతా 2లో

త్వరలో బీసీ గర్జన..



2 లో

రాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రీవారి తీర్థప్రసాదాలు



తిరుమల, జనవరి 01, మనం న్యూస్: ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దంపతులకు తిరుమల జెఈవో శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రిని నివాసంలో మర్యాదపూర్వకంగా జెఈవో, వేదపండితులు కలిసి ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రంతో సత్కరించారు.

న్యూ ఇయర్ సంబరాలపై ధరల వేటు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటారు. పండుగ చేసుకావాలంటే కొత్త బట్టలు కొనాలి. నిత్యావసరుకుల ధరలు అందుబాటులో లేవు. నాలుగైదు రెట్లు ధరలు పెరగడంతో వేడుకలు, పండుగలకు ఖర్చు చేయలేని దుస్థితి. హిందువలుకు అతి ప్రధానమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగను ప్రతిఒక్కరూ ఎంతో భక్తి శ్రద్ధలతో చేసుకుంటారు. ఈ పండుగ నాటికైనా నిత్యావసరుకుల ధరలు ప్రజలకు అందుబాటులో వుండేలా చూడాలి. నెల్లూరులో కొత్త సంవత్సరం వేడుకలు జరిగినా, నిరాడంబరంగానే జరిగాయి. నగరంలోని పేరొందిన మిఠాయి దుకాణాలు, బేకరీలు కొనేవారు లేక వెలవెల పోయాయి. ప్రతి ఏటా వ్యాపారులు లాభాలు చవిచూసినా, ఈ ఏడాది ఆ ప్రభావం లేదనే చెప్పుకోవాలి. పూల దుకాణాలు, ఫ్లవర్ బుకే విక్రయాలు పెద్దగా అమ్ముడు పోలేదు. వేకువజామునే దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. క్రైస్తవ సోదరులు రాత్రంతా చర్చీల్లో ప్రార్ధనలు, పాటలతో ఆనందోత్సాహాలతో గడిపారు. హోటళ్ల వ్యాపారాలు కూడా ఆశించిన మేరకు జరగలేదని సంబంధిత వ్యాపారులు లబోదిబో మంటున్నారు. కొత్త సంవత్సరం ప్రారంభానికి ముందు నుంచి జనవరి 1న హోటళ్లు, రెస్టారెంట్లు వివిధ రకాలైన ఆఫర్లతో కస్టమర్లకు రుచికరమైన షడ్రుచులతో శాకాహార, మాంసాహార వంటకాలను వండి పెడుతూ వుంటాయి. నెల్లూరు నగరంఆ విస్తరించినప్పటికీ, ఉత్తర భారత దేశానికి చెందినవారు కృష్ణపట్నం పోర్టు పరిసరాల్లో పనిచేస్తూనే వున్నారు. వీరంతా ఈ వేడుకల సమయంలో ప్రతి ఏటా కుటుంబ సమేతంగా ఎంతో అట్టహాసంగా ఖర్చు పెడుతూ సంతోషంగా గడుపుతూ వుంటారు. కాని ఈ ఏడాది ధనవంతులు కూడా ఖర్చు పెట్టేందుకు ఆలోచిస్తున్నారు. డబ్బులు పొదుపు చేసేందుకు ప్రతిఒక్కరూ ఆసక్తి కనబరుస్తున్నారు. ఇక బంగారం ధరలు తగ్గినప్పటికీ ఈ ఏడాది నగల దుకాణాలకు ధనికులు మాత్రమే వెళ్లగలిగారు. ఒక వైపు వర్షాలు లేక రైతులు దిగాలుగా వుండడంతో గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు పెద్దగా కనపడలేదనే చెప్పుకోవాలి. జిఎస్‌టి అమలుతో వ్యాపారులు ధలు ఆకాశానికి పెంచడం వలన వినియోగ దారుడు కొనేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వ్యాపారులు కూడా ఈ ఏడాది నోట రద్దు ప్రభావం తమ వ్యాపారాలపై ప్రభావం చూపుతుందని, జిఎస్‌టి మరింత ప్రభావం చూపిందని వాపోతున్నారు. ఈ ఏడాది ధరాఘాతం వలన జిల్లా వాసులు కొత్త సంవత్సర వేడుకలను క్లుప్తంగా చేసుకున్నారు.

నేటి నుండి జన్మభూమి మా ఊరు

రాయచోటి, జనవరి 1, మనం న్యూస్:ఈ నెల 2వ తేదీ నుండి జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ బీజేఎస్‌పీ ప్రసాద్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేదీన 1, 2,3, 31వ వార్డులకు గాను మార్కెట్ యార్డు నందు, 3న 4, 5, 6, 7,8 వార్డులకు కొత్తపల్లె ఉర్దూ స్కూల్ నందు, 4వ తేదీన 9,10,11వ వార్డులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు, 5న 12, 13, 14వార్డులకు సంబంధించి ఎస్ఎన్ కాలనీ ప్రభుత్వ పాఠశాల నందు, 6న 15,16,17,18వ వార్డులకు కె.రామాపురం ఎంపీపీ ఉర్దూ పాఠశాల నందు, 7న 19,20,21వ వార్డులకు బోస్‌నగర్ ఉర్దూ పాఠశాల నందు, 8న 22, 25వ వార్డులకు డైట్ కేంద్రం నందు, 9న 23, 24వ వార్డులకు కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల నందు, 10న 26,27,28వ వార్డులలో మార్కెట్ ఉర్దూ స్కూల్ నందు, 11న 29,30వ వార్డులకు సంబంధించి పాతరాయచోటి శివాలయం నందు జన్మభూమిమా ఊరు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు ఆయా తేదీలలోఆయా ప్రదేశాల నందు తప్పక హాజరుకావాలని ఆయనకోరారు.

జన్మభూమి సభలకు సిద్ధంకండి

ఏర్పేడు, జనవరి 01,మనం న్యూస్ః జనవరి 2 నుంచి జరిగే జన్మభూమిమా ఊరు గ్రామసభలు నిర్వహణకు మండల టిడిపీ నాయకులు గ్రామకమిటీ సభ్యులు జన్మభూమి కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతంకు కృషి చేయాలని ఏర్పేడు మండలం టిడిపి అధ్యక్షులు సీనియర్ నాయకులు నైనేరు పొన్నారావు సూచించారు.జన్మభూమి గ్రామసభలకు అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని గ్రామాల్లో సమస్యలు ఏవైనా వుంటే పరిష్కరించుకోవాలన్నారు.అలాగే2నపల్లం , చింతలపాళ్లెం, అముడూరు , రాజుల పాళ్యం పంచాయతీలలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లుతెలిపారు.

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

తిరుపతి కల్చరల్, జనవరి 01, మనం న్యూస్ః ఈ నెల 6వ తేదీన స్థానిక ఎస్వీ మ్యూజిక్ మరియు డ్యాన్స్ కాలేజీలో త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు జరుగుతాయని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ వైవిఎస్ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో భాస్కర్‌లు పాల్గొన్నారు.

గండికోట పర్యాటకం కాగితాలకే పరిమితం..!





పలుమార్లు వాయిదా వేసి చివరకు మొక్కుబడిగా ముగించారు. ఇలా అడుగడుగునా దగాకు గురైన గండికోటకు మంచిరోజులు ఎప్పుడొస్తాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కోట పరిసరాల్లో సరైన సౌకర్యాలు లేవు. మరుగుదొడ్లు, తాగునీటికీ దిక్కులేకుండా పోయింది. పురావస్తు శాఖ నిబంధనలతో కొత్త నిర్మాణాలు చేపట్టడానికి సమస్యలెదురవుతున్నాయి. ఈ స్థితిలో ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సంకల్పించింది. ప్రస్తుతం యాత్రికుల అవసరాలకు తగినట్లు కొన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. తాగునీటి వసతి కల్పించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కోట, మసీదు ప్రాంతాల్లో పిచ్చి మొక్కల తొలగింపుతో పాటు చుట్టూ అందమైన ఉద్యానాన్ని ఏర్పాటు చేయడానికి పురావస్తు నిబంధనలు అడ్డంకిగా మారాయి. దీంతో ప్రత్యేకంగా టెర్రస్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. మట్టి, సిమెంటు పూలకుండీల్లోనే చెట్లను ఉంచి ఉద్యానంగా రూపొందించే కార్యక్రమం చేపడుతున్నారు. లేజర్ లైటింగ్ మధ్య కోట అందాలు కనిపించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం గండికోటలో అభివృద్ధి పనులకు అడుగులు పడుతుండటం బాగానే ఉన్నా ఇక్కడ ఆతిథ్యం ప్రధాన సమస్యగా మారింది. ప్రస్తుతం హరిత అతిథి గృహం మాత్రమే ఉంది. ఇందులోనూ అరకొరగానే గదులున్నాయి. సరైన నిర్వహణ లేకపోవడంతో అవి ఉండీ లేనట్లుగా తయారయ్యాయి. దీనికి తోడు యాత్రికుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉంది. దీంతో పర్యాటక శాఖ వర్గాలు సైతం భోజనం ఏర్పాటుకు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో ఇక్కడ కొత్త అతిథి గృహాల నిర్మాణం చేపట్టాలంటే ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదు. అంతకంటే మించి వాటి నిర్వహణకు అనేక మంది సిబ్బంది అవసరం. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారులు ప్రత్యేక కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా జిల్లా యంత్రాంగం పర్యాటక శాఖ అధికారులు సామాజిక ఆతిథ్యాన్ని పెంచి పోషించేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. ఇక్కడ సామాజిక, ఆతిథ్యం అంటే గండికోట గ్రామంలోనే యాత్రికులకు విడిది ఏర్పాటు చేయటమే. ప్రస్తుతం ఈ గ్రామంలో 120 మేర గృహాలు వున్నాయి. అందులో మెరుగ్గా ఉన్న గృహాలను కొన్నింటిని ఎంపిక చేయనున్నారు. సంబంధిత ఇంటి యజమానులతో చర్చించి అందులోనే ఒక్కో గదిని యాత్రికులకు కేటాయించేలా ఒప్పించడానికి కృషి చేస్తున్నారు. ఆ గదుల్లో యాత్రికులకు ఇబ్బందిలేని రీతిలో మంచం, పరుపు, ఏసీ, మరుగుదొడ్డి ఇలా అన్ని వసతులు కల్పిస్తారు. ఆ ఏర్పాట్లకు అవసరాన్ని అనుసరించి అధికారులు నిధుల సాయం అందిస్తారు. ఇక్కడ గది నిర్వహణ సంబంధిత ఇంటి యజమానులే చూసుకోవాల్సి ఉంటుంది. యాత్రికులు ఎన్ని రోజులుంటే అంత అద్దె సదరు ఇంటి యజమానికి చెల్లిస్తారు. తద్వారా గ్రామస్తులకు ఆదాయ మార్గాన్ని కల్పించాలనేది దీని ఉద్దేశ్యం. తద్వారా ప్రభుత్వంపై కొత్త నిర్మాణాల భారం తగ్గుతుంది. యాత్రికులకు విడిది. స్థానికులకు ఆదాయం సమకూరుతుందన్నది లక్ష్యం. యాత్రికులకు ఆహారాన్ని సదరు ఇంటి యజమానులే అందించే దిశగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఒకవేళ ఈ విషయంలో ఇబ్బంది కలిగితే సమీపంలోని హరిత అతిథి గృహం నుంచి మొబైల్ బుకింగ్ ద్వారా ఆహారం, తినుబండారాలు అందేలా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రస్తుతం 20 మంది వరకు ఇంటి యజమానులు ఈ తరహా ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధపడగా మరో 10 కుటుంబాలు తమకూ అవకాశం ఇవ్వాలంటూ అధికారులను అభ్యర్థించాయి. గండికోటలో సామాజిక ఆతిథ్యం ఓ ఎత్తైతే పర్యాటకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఓవర్ క్రాఫ్ట్ ఇక్కడ ప్రత్యేక ఆకర్షణీయం కానుంది. నేల, నీటిపై వాయువేగంతో నడిచేదాన్ని పెన్నా లోయ నుంచి మైలవరం జలాశయంలో వినియోగించనున్నారు. విశాఖ సముద్ర తీరంలో ఇప్పటికే ఓ ప్రైవేటు సంస్థ వీటిని నిర్వహిస్తుండగా అక్కడి నుంచి ఒకటి కడప జిల్లాకు రానుంది. తద్వారా పర్యాటకులకు ఆనందం పంచనున్నారు. పారా మోటరింగ్, ట్రెక్కింగ్, జిప్ వాక్, స్కై వాక్ ఇక్కడ మరో ప్రత్యేకత. వీటి ఏర్పాటు కోసం అధికారులు ఇప్పటికే మూడు ప్రాంతాలను పరిశీలించారు. ఎక్కడ నిర్మించాలన్న దానిపై చర్చ జరుగుతోంది. త్వరలోనే ఈ పనులు ప్రారంభం కానుండగా ఇప్పటికే ఈ అడ్వెంజర్స్‌కు సంబంధిత కొన్ని టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకున్నాయి. హార్లీహిల్స్, ఉరవకల్లు ప్రాంతాల్లో జిప్‌లైన్‌కు ఆదరణ ఉండటంతో ఆ దిశగా అడుగేస్తున్నారు. మొత్తంగా ప్రస్తుతం రూ.3 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయగలిగారు. మొత్తంగా రూ.6 కోట్లతో ప్రస్తుతం గండికోట పర్యాటకాభివృద్ధికి కృషి జరుగుతోంది. ఈ క్రమంలోనే కడపకర్నూలు జిల్లాల్లోని పలు పర్యాటక ప్రాంతాలను కలుపుతూ హెరిటేజ్ సర్క్యూట్ ఏర్పాటుకు వీలుగా రూ.100 కోట్ల నిధులు మంజూరు కోరుతూ ప్రతిపాదనలు వెళ్లాయి. జిల్లాలోని అధికార పార్టీ నాయకులు, ముఖ్యంగా స్థానిక మంత్రి ఆదినారాయణ రెడ్డి గండికోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరింత కృషి చేయాల్సి ఉంది.

త్వరలో బీసీ గర్జన..

- **చేనేతకు చేయూతనిస్తాం**
- **మదనపల్లె రూరల్ బహిరంగ సభలో**
- **వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి**



మదనపల్లె , జనవరి 01, మనం న్యూస్ః చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామని వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఆయన 49 వ రోజు ముదివేడు నుంచి పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం సీటీఎం లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. చంద్రబాబు హయాంలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైతే ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేస్తామని అన్నారు. రాష్ట్రం లో నష్టపోయిన ప్రతిఒక్కరినీ ఆదుకునేందుకే తాను పాదయాత్ర చేపటినట్టు తెలిపారు. చేనేత కార్మికులకు తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తామన్నారు. నూలు పై సబ్సిడీ చెల్లిస్తామని , అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేదలందరికీ 45 ఏళ్ల కే పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. పింఛను నగదును రూ. 1000 నుంచి 2000 వేలకు పెంచుతామని ప్రకటించారఱ. చేనేతలకు ప్రతి జిల్లాలో చేనేత పార్కును ఏర్పాటు చేస్తామని , నమ్మబలికిన చంద్రబాబునాయుడు ఏ ఒక్క జిల్లా లో కూడా చేనేత పార్కు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న చేనేతలు గత నాలుగేళ్ల కాలం లో మరింతగా పెరిగారన్నారు. ఓ వైపు ముడి సరుకు ధరలు పెరుగుతున్నాయని అదే స్థాయిలో నేసిన బట్టలకు ధర అందడం లేదని వాపోయారు. దీన్ని ప్రశ్నించే నాధుడే కరవయ్యాడని అన్నారు. ఆరోగ్య శ్రీని పునరుద్ధరిస్తామని హైదరాబాదు ,చెన్నై బెంగళూరులలో కూడా వైద్యం చేయించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. అదే విధంగా పేదలకు ఇండ్లు కట్టించి మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించడం తో పాటు పావలా వడ్డీ కే వారికి రుణాలు అందచేస్తామన్నారు. ఫీజు రిఇంబర్స్‌మెంట్ తో పాటు విద్యార్థులకు ప్రతి ఏటా రూ. 20 వేలు మెస్ చార్జీలను చెల్లిస్తామన్నారు. త్వరలోనే బీసీ సింహగర్జన నిర్వహించి అన్ని బీసీ కులాల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చుతామని ప్రకటించారు. ఎన్నికల సమయం లో దాదాపు 600 వందల హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. సమావేశం లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మదనపల్లె ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి రాష్ట్ర మహిళా కార్యదర్శి జి షమీం అస్లాం చేనేత విభాగం జిల్లా నాయకులు భువనేశ్వర సత్య కార్మిక నేత షరీఫ్ పలువురు కౌన్సిలర్లు మండల స్థాయి ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున చేనేత కార్మికులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- కిటకిటలాడిన ఆలయాలు
- ప్రముఖులకు పలువురు శుభాకాంక్షలు

శ్రీకాళహస్తి, జనవరి1, మనం న్యూస్‌ః శ్రీకాళహస్తిలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కొత్త సంవత్సరాన్ని పురష్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. వేకువజాము నుంచే ముక్కంటి ఆలయంలో భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాలన్నీ కిటకిటలాడాయి. గత ఏడా ది ఆలయాల్లో కొత్త సంవత్సరానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది ఆలయాల్లో ఎటువంటి ప్రత్యేక అలం కరణలు, ఏర్పాట్లు చేయలేదు. ఆలయాలకు అశేష సంఖ్యలో భక్తులు విచ్చేయ డంతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు ఆలయాధికారులు.

ప్రముఖులకు ఘనంగా శుభాకాంక్షలు, సత్కారాలు :

నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని శ్రీకాళహస్తిలోని అన్ని పార్టీల రాజకీయ నాయకులకు పలువురు ప్రజలు, ఉద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నేతలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని మాజీ ఎంఎల్ ఎ ఎస్సీవీనాయుడు, వైకాపా కన్వీనర్ డా. బియ్యపు మధుసూధన్‌రెడ్డి, దేవస్థాన మాజీ ఛైర్మన్‌లు కోలా ఆనంద్, గురవయ్యనాయుడు, కొండుగారి



కేక్ కట్ చేస్తున్న ఎస్సీవీనాయుడు

శ్రీరామమూర్తి, పిసిసి కార్యదర్శి డా. బత్తెయ్యనాయుడు, మిల్క్ సొసైటీ ఛైర్మన్ రావిళ్ల మునిరాజనాయుడు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి అంజూరు శ్రీనివాసులు, వైకాపా బిసి సెల్ జిల్లా అధ్యక్షులు మిద్దెల హరి, తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు, కౌన్సిలర్ విజయ్‌కుమార్, డిఎస్‌పి వెంకటకిషోర్ తదితర ప్రముఖులను పలువురు నేతలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని ఈ సందరేంగా నేతలు ఆకాంక్షించారు.

చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి

- ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



శాంతీపురం, జనవరి 01, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతోందని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆనాడు ఎన్‌టి రామారావు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఆయన ఆశసాధనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తూ నిత్యం నాయకులు, అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం జరుగుతోందన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం చేపటినప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగు విడతలుగా జరిగిన నాలుగు జన్మభూమి కార్యక్రమం విజయవంతం అయ్యిందన్నారు. అదే స్పూర్తితో నేటి నుండి జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జన్మభూమి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ రెస్కో వైస్‌చేర్మెన్ చలపతి, మండల పార్టీ అధ్యక్షుడు విజయ రామిరెడ్డి, ఏరియా కమిటీ సభ్యుడు ఉయ్యాల జయరామిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్ మణి, నాయకులు విజయకుమార్, గోవిందప్ప, శేఖర్, శ్రీనివాసులురెడ్డి, మునిరెడ్డి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ సీఎం కావాలని ప్రత్యేక పూజలు



శాంతీపురం, జనవరి 01, మనం న్యూస్:వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆ పార్టీ కుప్పం నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఇ.నారాయణరెడ్డి ఆద్వర్యంలో మండలంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన 2018వ సంవత్సరంలో అన్నీ శుభాలు జరిగి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లడంతో పాటు తమ ప్రియతమ నేతకు మంచి జరగాలని ఆకాంక్షించారు. అలాగే జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా సంకల్ప పాద యాత్ర దిగ్విజయంగా పూర్తి అయ్యి శుభ ఫలితాలు రావాలని దేవున్ని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తుమ్మిశి సోమేశ్వరాలయం, రాళ్లబూదుగూరు శివాలయం, వెంకటేపల్లె వద్ద ఉన్న గురుమూర్తి ఎల్లమాంబ దేవాలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు రఘురామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామ క్రిష్ణారెడ్డి, సంపంగి, జిల్లా యూత్ కార్యదర్శి చలపతి, నాయకులు చంగప్ప, పీసీ వెంకటేశు, రామిరెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం చంద్రన్న కానుకలు

శ్రీకాళహస్తి,జనవరి1,మనంన్యూస్ః ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేస్తున్న చంద్రన్న కానుకలు పేదలకు వరంలాంటిదని తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఇలగనూరు పంచాయితీలో చంద్రన్న కానుకలను మురళీనాయుడు పంపిణీ చేశారు. ఈ సందరేంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేద ఇంట పండుగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి చంద్రన్న కానుకల పేరుతో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన కానుకలు పేదలకు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిరంజీవులనాయుడు, చంద్రారెడ్డి, సర్పంచ్ మధునాయుడు పలువురు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న గాలి మురళీనాయుడు

చిత్తూరు

పేదలకు అన్నదానం

శ్రీకాళహస్తి ,జనవరి 1 ,మనం న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని పట్టణంలోని భాస్కరపేట చాముండేశ్వరి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరేంగా వెయ్యి మంది పేదలకు మున్సిపల్ ఇన్‌చార్జి ఛైర్మన్ ముత్యాల పార్థసారధి ఆధ్వర్యంలో అన్నదానం చేయడమైనది. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పంపిణీ చేశారు. ఈసందరేంగా ముత్యాల పార్థసారధి మాట్లాడుతూ కొత్త సంవత్సరం రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ పులి రామచంద్ర పలువురు పాల్గొన్నారు.

కిటకిలాడిన దేవాలయాలు

పెద్దపంజాణి ,జనవరి 01, (మనం న్యూస్)ః మండలంలో ప్రతి గ్రామంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు పిల్లలు తెలపడంతో పెద్దల ఆశీస్సులు తెలపడం తరువాత ప్రతి దేవాలయంలో జనాలతో కికిటలాడింది.మండలంలోని కోగిళేరు గ్రామానికి దగ్గరగా ఉన్న శ్రీ జలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు చేసి నంది వాహనంపె ఆ దేవదేవుడిని మేళాతాలలతో, ఊరేగింపు చేశారు.

ఘనంగా రాష్ట్ర వైసీపీ కార్యదర్శికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- భారీగా తరలివచ్చిన పలు రాజకీయా నాయకులు
- వారి స్వగ్రామంలో విందు వినోదాలు

బంగారుపాళ్యం,జనవరి 01,(మనం న్యూస్)ః మాజీ జెడ్పీఛైర్మన్ రాష్ట్ర వెసీపీ కార్యదర్శి యంబి కుమార్ రాజా వారి స్వగ్రామంలో మండలం, జిల్లాలో పలు పార్టీ కార్యకర్తలు నూతన సంవత్సరం సందర్భంగా యంబి కుమార్‌రాజాకు పూల మాలలు వేసి ఘనంగా శాల్వాలు కప్పి సత్కరించారు.ఈ సంధర్భంగా ఆయన మాటాడుతూ...గత కొంత కాలం నుండి పలు రాజకీయా నాయలు పరిచయాలు, అనుభవం, పలు రాజకీయంలో కార్యకర్తలకు అండగా ఉండని ప్రజా సేవ చేయడమే తమ వంతుగా భావించరన్నారు.నూతన సంవత్సర సందర్భంగా వాడవాడల, గ్రామాల్లో, పల్లెలో ఈ వేడుకను అత్యంత వెభవంగా నిర్వహించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవిందస్వామి, పరదేశి, క్రిష్ణమూర్తి, రాజశేఖర్, సర్దార్, పలువురు వెసీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే పూతలపట్టు టిడిపి ఇన్‌చార్జ్ జన్మదిన వేడుకలు

బంగారుపాళ్యం, జనవరి 01,(మనం న్యూస్)ః పూతలపట్టు ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే టిడిపి పార్టీ నాయకురాలు లలితా కుమారి సోమవారం వారి స్వగృహంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాగ రాజు నాయుడు, రాంమూర్తి నాయుడు, జెడ్పీటిసి కళావతి మహేంద్ర, జిల్లా యూత్ మండల యూత్ అధ్యకులు చరణ్, సింగల్ విండో అధ్యకుడు హేమచంద్రనాయుడు, యంపిడిఓ దయానందం, తహశీల్దార్ మురళీ, రఘు పలువురు టిడిపి నాయకులు ఆమెకు వీడ్కోలు తెల్పి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడల నూతన సంవత్సర వేడుకలు

బంగారుపాళ్యం,జనవరి01,(మనం న్యూస్)ః నూతన సంవత్సర సందర్భంగా మండలంని మొగలీశ్వర ఆలయంలో, వ్రలా పురం బోయకొండ ఆలయంలో, స్థానికి ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా వారివారి ఆలయంలో ధర్మకర్తల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించిన్నట్లు తెలిపారు.శ్రీ మొగిలీశ్వర ఆలయంలో యంబి విజయ్‌కుమార్, ఈఓ కమలాకర్ ముత్యాలమ్మ ఆలయంలో ఆలయ ధర్మ కర్తలు, ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నూతన సంవత్సర సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో ప్గొని వారివారి మొక్కులను తీర్చుకున్నారు.బోయకొండ ఆలయంలో పూజలు నిర్వహించారుఅలాగే ముత్యాలమ్మ ఆలయంలో చంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి మండలంలోనే కాక చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్గొని వారివారి మొక్కులను తీర్చుకున్నారు

చిత్తూరు

నేటి నుండి జన్మభూమి మాఊరు కార్యక్రమం

బంగారుపాళ్యం, జనవరి 01,(మనం న్యూస్)ః నేటి నుండి మండలంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యంపిడిఓ దయానందం, తహశిల్దార్ మురళీ, సిడిపిఓ నిర్మల తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేడు మంగళపల్లిలో ప్రారంభం అవుతుందన్ని ఆయన సమావేశంలో తెలిపారు.ఇందుకు మండలంలోని పలువురు అధికారులు తప్పనిసరిగ్గా ఈ కార్యక్రమానికి తప్పక హజరుకావాలన్ని తెలి పారు.ఈకార్యక్రమంలో పలు వురు అధికారులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డిని కలసిన పలమనేరు వైసీపీ నాయకులు

పలమనేరు, జనవరి 01,(మనం న్యూస్)ః వైయస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని సోమవారం పలమనేరు నియోజకవర్గ వెసీపీ నాయకులు సదుంలో కలసి నూతన సంవత్సర శూభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...పట్టణంలోని ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలుపుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి కలిసిన వారిలో పట్టణ వెసీపీ అధ్యకుడు మండీ సూధా, గంగవరం యూత్ అధ్యకుడు సోమశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు శ్యామ్‌సుందర్ రాజ్, కోదండరామయ్య, గోవిందప్ప, రహింఖాన్, కమల్, మురలీ కఅష్ణ, మూర్తి, నాయకులు శశిధర్ నాయుడు, వేణు, రవి, అక్బర్, నయాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహా సంకల్ప పాదయాత్రలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైసీపీ నాయకులు



పలమనేరు, జనవరి 01,(మనం న్యూస్)ః మదనపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న వెయస్ జగన్‌మోగన్ రెడ్డి మహ సంకల్పం పాదయాత్రలో పలమనేరు మున్సిపల్ ఛెర్‌పర్సన్ శారదకుమార్, సవన్వయ కర్త సివి కుమార్ ప్గొన్నారు.ముదివేడు కాంగ్రెస్ నుండి కిలోమీటరు దూరం జగన్ వెంట నడిచారు.ఈ సందర్భంగా వెయస్ జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలమనేరు నియోజక వర్గంలో పార్టీ కార్యక్రమాల తీరును వివరించారు.పాదయాత్ర పూర్తి అయిన తరువాత పలమనేరు నియోజక వర్గంలో ప్రజల కోరిక్కెల మేరకు మూడు రోజుల పాటు బస్సు యాత్ర నిర్వహించి నియోజక వర్గ ప్రజలతో మమేకమవతానని వెయస్ జగన్ హామి ఇచ్చారు.వెయస్ జగన్ వెంట పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, మిథున్ రెడ్డి, నారాయణ స్వామి, మండీ సుధాకర్, శశిధర్ నాయుడు తదితురలు పాల్గొన్నారు.

వరిని డ్రమ్ సీడర్‌తో సాగు చేస్తె రైతులకు ఆదాయం

రామకుప్పం, జనవరి 1, మనంన్యూస్ః మండలం లోని బందార్లపల్లి గ్రామపంచాయితీపరిదిలొని కొడిగుండ్లపల్లి గ్రామం లొ ఆదివారం వరి విత్తనాన్నిరైతు రామచంద్ర పొలం లొ డ్రమ్ సీడర పద్దతిలొ మండల ఎ.ఒ.షణ్ముగం మరియు వ్యవసాయ సంచాలకులు (ఎ.ఇ.ఒ) ఇ.శివశంకర్ విత్తనాన్ని నాటించించారు,ఈపద్దతి ద్వారా ఎకరానికి 8 నుండి 12 కిలొల వరివిత్తనాన్ని24 గంటలు పాటు నీటి లొ నానబెట్టిన తరువాత ఎండ గట్టి డ్రమ్ సీడర్ లొ వేసి మడిలొ లాగాలన్నారు,మండలం లొ ఈరబీ సీజన్ లొ వరి నాటెరైతులు ఈపద్దతి ద్వారా వరి సాగు చేయడం వల్లా నీరుపొదుపు చెయవ ఛాన్నారు,సాదారణ పద్దతిలొ అయితె ఎకరానికి 30 కిలొల విత్తనం అవసరం అవుతుందన్నారు, నాటడానికి ఎకరానికి దాదాపు 25 మంది కూలీలు అవసరమన్నారు,డ్రమ్ సీడర్ పద్దతిలొ వరినాటి నట్లైతే ఎకరానికి 5 నుడి 8 వేలు పెట్టుబడి తగ్గి అదిక దిగుబడి తొ 10రొజులకు మొందే కొతకి వస్తుందన్నారు.వ్యవసాయరైతులు నూతనవిదానంతొ తక్కు వఖర్చుతొ అదిక దిగుబడితొ లాభం పొందాలని సూచించారు.

అనాధలు కాదు ప్రత్యక్ష దైవాలు



తిరుపతిటౌన్,జనవరి01, మనం న్యూస్ః పుట్టుకతో ఎవరూ అనాధులుగా జన్మించాలని కోరుకోరని,అలా జంమించిన వారంతా దైవాంశభూతులని అబ్సర్వేషన్ రె సూపరింటెండెంట్ నందగోపాల్ పేర్కొన్నారు.ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం సరోజినేదేవి రోడ్డు లోని ప్రభుత్వ బాలికల పరిశీలనా గృహం(అబ్సర్వేషన్ రె)లో జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్)ఆధ్వర్యంలో రె లోని బాలికలచే కేక్ కట్ చేసి,నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.ఈ సందరేంగా నందగోపాల్ మాటా ్లడుతూ తమ రెలోని బాలికలు అనాధాలు కారని వారికి వేలాది హ దయాల మాత త్వం కలిగిన ఆత్మ భంధువులను కలిగి ఉన్నారని చెప్పారు. బాలికలకు ఎటువంటి కొరతలు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు కల్పించిందని,దయ కల్గిన దాతలు,మనసున్న సంస్థలు తమ పిల్లలకు రక్షణ కవచంగా నిలిచి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న కల్పవ క్షాలని అభిర్ణించారు..జర్నలిస్టులు ఈరోజున తమ రెలోని పిల్లలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని నందగోపాల్ చెప్పారు. ఈ సందర్భంగా జాప్ మీడియా సెంటర్ జిల్లా కన్వీనర్ టి.వి.మనోహర్ మాట్లాడుతూ జాప్ గత 25 సంవత్సరాలుగా జాప్ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్ నేత త్వంలో అటు జర్నలిస్టు ల కోసం, ఇటు ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేపడుతూ ఉందని తెలిపారు.రెలోని బాలికలతో ఈ విధంగా కేక్ కట్ చేయించి వారిలో ఆనందాన్ని తమ కుటుంభ సభ్యుల ఆనందంగా చూస్తున్నామని చెప్పారు.తదనంతరం బాలికలకు కేక్ ,చాక్లెట్లు,బిస్కెట్ ప్యాకెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జాప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నామా వరదరాజులు, మీడియా సెంటర్ సభ్యులు కడియాల వరదరాజులు,భాను ప్రకాష్,సుబ్బాచారి,ఆకుల ప్రశాంత్,రవి, గిరి,శీను,దొర బాబు,శ్రీనివాస్ రె సిబ్బంది పాల్గొన్నారు

9న రామకుప్పం మండల జన్మభూమికి హాజరుకానున్న సి.ఎం

రామకుప్పం, జనవరి 01,మనం న్యూస్ః రామకుప్పం మండలం లొ 2వతేదీనుండి జరగ బొవు జన్మభూమి-మీఉరు కార్యక్రమానికి 89 పెద్దూరు గ్రామపంచాయితీ పరిదిలొని ననియాల జన్మభూమి కార్యక్రమానికి రానున్నట్లు సి.యం.వ్యక్టిగత కార్యదర్సి మనొహర్ తెలిపారు.సి.ఎం.జన్మభూమికార్యక్రమం లొ పాల్గొంటారని నియెజకవర్గస్తాయి,సమావెశాన్ని సొమవారం మద్యాహ్నం 2గంటలకు మండలపరిది లొని ననియల ఫారెస్టు హెలీఫెంట్ గెస్టు హౌస్ వద్ద కార్యకర్తల సమావేశ్యం జరిగినది ఈసమావేశమును ఉద్దేసించి ఎం.పి.పి హేమలతాఆంజనేయరెడ్డి మాట్లాడతూ మంగళవారం నుండి జరగబొవు జన్మభూమి కార్యక్రమం లొ సర్పం చులు ఎం.పి.టి.సి.లు కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కొరారు,9వతేది సి.ఎం,చంద్రబాబునాయుడు, ననియాల జన్మభూమికార్యక్రమం లొ పల్గొన్న తరువాత పేరూరు వద్ద నూతనంగా నిర్మించిన ఎ.పి మొడల్ స్కూలు భవనాన్ని ప్రారంబిస్తారు. ఈకారక్రమాన్ని. విజయవంతం చేయా లని,జడ్.పి.టి.సి. మునస్వామి ,రెస్కొ వైస్ చైర్మెన్ బాలాజి కొరారు. మార్క్ ఫేడ్ వైస్ చైర్మెన్ వరలక్ష్మీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడతూ ప్రతికార్యకర్త ఎజబ్బులూరాకుండా 6 నెలలకు ఒక్కసారి వైద్యపరిక్శలు చేయించుకొవాలన్నారు.పి.హెచ్,సి చైర్మెన్ పి.వీ సీతాపతి ,మాజీ రెస్కొ డైరెక్టర్ చలపతి పత్ర నారాయణ మాట్లాడతూ వై.సి.పి నుండి సుబ్రమన్యం రెడ్డి టి.డి.పి.పార్టిలొకి రావడం ఆనందదాయకమన్నారు,అనంతరం సి.ఎం.పి.ఎ, మనొహర్ మాట్లాడతూ ననియాల ఎలిఫెంట్ గెస్ట్ హౌస్ వద్ద 6 కొట్లు తొ పర్యాటక కెంద్రం పనులు జరుతున్నాయన్నారు,రామకుప్పం మండలానికి 2కొట్లతొ స్పొట్స్ స్తేడియం మంజూరైందని స్తలం కొరకు పరిశీలిస్తున్నామన్నారు,ఈకార్యక్రమానికి ఎం.పి.టి సి లు,అరుణా రవి,జేయిబీ శ్రీనివాసులు గౌడు,బాబూనాయక్.సర్పంచులు రాజ,మురళి రెడ్డి,రఫీ.మండలతెలుగుయువత అద్యక్శ్యలు మనొహర్.మాజీ ఎం.పి.పి ఎం.ఆంజనేయప్ప,మాజీసర్పంచ్ రామక్రిన్సప్ప, టి.డి,పి నేతలు ,గంట్లగౌడు,,ఆనంద రెడ్డి,నాగూనాయక్.దనపాల్,వేణనాయుడు,ఎ,జి,గంట్లరెడ్డి, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై జన్మభూమిలో అధికారులను నిలదీయండి

కాంగ్రెస్ నాయకులు

చంద్రగిరి, జనవరి 01, మనం న్యూస్ః గతంలో జరిగిన ఎన్నికల హామీలలో తెలుగుదేశం ప్రభుత్వం పరిష్కరించని హామీలపై జనవరి 2వ తేది నుంచి 11వ తేది వరకు జరుగు 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనే అధికారులను, పాలకులను నిలదీసి ప్రజా సమస్యలపై ప్రజలు ఉద్యమించే విధంగా నిలదీయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాగూరు చంద్రవేఖర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన మొదటి విడత జన్మభూమి నుంచి 4వ విడత జన్మభూమి వరకు ప్రజలు వారి సమస్యలపై ఇచ్చిన అర్జీలకు న్యాయం జరగలేదని, 5వ విడత జన్మభూమిలోనైనా ప్రజల సమస్యలు పరిష్కరిస్తారా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు అందవలసిన మౌళిక వసతులు సైతం ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని, ప్రభుత్వ పథకాలన్నీ కేవలం టిడిపి కార్యకర్తలకే అందుతున్నాయని ఆయన ఆరోపించారు. అర్హులకు అందవలసిన నిధులు పక్కదారి పడుతున్నాయన్నారు. అలాగే జిల్లాలో ఎక్కడ పడితే అక్కడ భూములు కబ్జాకు గురవుతున్నాయని, వీటిపై అధికారులు నిస్సాహయంగా ఉండటం చూస్తే తెలుగుదేశం పాలన ఎలా సాగుతుందో ప్రజలే తెలుసుకోవాలన్నారు.

ప్రభుత్వం తలపెట్టిన జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలందరూ వారి వారి సమస్యలపై నిలదీయాలన్నారు.

చంద్రగిరిలో నేటి నుంచి జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు

చంద్రగిరి, జనవరి 01, మనంన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని చంద్రగిరి మండలంలో మంగళవారం నుంచి ఈ నెల 10వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వెంకటనారాయణ, తాహసీల్దార్ వెంకట్రాయులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేడు మంగళవారం మండలంలోని పనపాకంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రామ పంచాయతి కార్యాలయంలో, అలాగే 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కల్‌రోడ్‌పల్లి పంచాయతి కార్యాలయంలో, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు కాశిపెంట్ల గ్రామంలో గ్రామ పంచాయతి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 3వ తేదిన ఎం.కొంగరవారిపల్లె, ముంగిలిపట్టు, అగరాల, పులిత్రివారిపల్లి, ఎ.జి.పల్లి, 5వ తేదిన కొటాల, పుల్లయ్యగారిపల్లి, ఎ.రంగంపేట, 6వ తేదిన కందులవారిపల్లి, శేషాపురం, బి.కొంగరవారిపల్లి, చిన్న రామాపురం, 7వ తేదిన భీమవరం, కొండ్రెడ్డి కండ్రిగ, బందార్లపల్లి, రామిరెడ్డిపల్లి, 8వ తేదిన రెడ్డివారిపల్లి, మిట్టపాళెం, నరశింగాపురం, బుచ్చినాయుడుపల్లి, 9వ తేదిన తొండవాడ, శానంభట్ల, పిచ్చినాయుడుపల్లి, రాయలపురం, 10వ తేదిన గంగుడుపల్లి, డోర్నకంబాల, చంద్రిగిరిలో జన్మభూమిమాఊరు కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

పేదల సంక్షేమం నా ఊపిరి

- మదనపల్లె పాదయాత్ర లో జగన్‌మోహన్ రెడ్డి
- మదనపల్లె పేదలకు శాశ్వత జీవనోపాధికల్పనకు షమీం అస్లాం విజ్ఞప్తి



మదనపల్లె టౌన్, జనవరి 01, (మనం న్యూస్)ః మదనపల్లె పేదల శాశ్వత జీవనోపాధి కల్పనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి జి. షమీం అస్లాం పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి ని కోరారు. సోమవారం మదనపల్లె రూరల్ మండలం సీటియం లో ప్రజాసంకల్ప యాత్ర చేపట్టిన జగన్ తో పాటు షమీం అస్లాం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆమె మదనపల్లె లో పేదలు మహిళలు మురికివాడ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పార్టీ అధినేత జగన్ దృష్టి కి తీసుకొచ్చారు. నియోజకవర్గం లో ఉపాధి కల్పించే ఎటువంటి పరిశ్రమలు లేవన్నారు. కర్ణాటక రాజధానికి బెంగళూరు కు అతి సమీపం లో వున్న మదనపల్లె పారిశ్రామికంగా పుంజుకునేకి అవకాశాలు ఎన్నో వున్నాయని తెలిపారు. అంతేకాక రాష్ట్రం లోనే టమోటా అత్యధికంగా పండించే ప్రాంతం కూడా మదనపల్లె అని గుర్తు చేసిన షమీం అస్లాం ... టమోటా ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేకి చర్యలు తీసుకోవాలని కూడ జగన్ మోహన్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. మదనపల్లె పట్టణం లో పేద మహిళలకు కూలి పనులు కూడా దొరకడం దుర్లభంగా మారిన వైనాన్ని షమీం అస్లాం కళ్లకు కట్టినట్టు జగన్ కు ఆమె వివరించారు. డ్వాక్రా మహిళల అప్పులను ముఖ్యమంత్రి చంద్రబాబు హామి ఇచ్చిన మేరకు రద్దు చేయకపోవడం తో పలు కడగండ్లు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. డీఆర్‌డీఏ సాంఘిక సంక్షేమ శాఖలు మహిళలు పిల్లలు వృద్ధుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు దక్కడం లేదని జగన్ దృష్టికి తెచ్చారు. పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పక్కదారి పడుతున్నాయని నిజమైన పేదలు నాటి వైఎస్ఆర్ పరిపాలన తీరును గుర్తు కు తెచ్చుకుం టున్నారని కూడా చెప్పారు. రెవెన్యూ మహిళా శిశు సంక్షేమ శాఖల తీరు అధ్వాన్నంగా మారిందని అన్నారు. షమీం అస్లాం చెప్పిన విషయాలను సాంతం విన్న జగన్ మోహన్ రెడ్డి రానున్నది రాజన్న రాజ్యం అని ... పేదల సంక్షేమం తమ ఊపిరి అని జగన్ అన్నారు. పేదలు మహిళలు బలహీన దళిత మైనార్టీల సంక్షేమానికి ఉద్దేశించిన ప్రభుత్వపథకాల్లో ఎక్కడ అవినీతి జరిగినా .. ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. పోరుబాట సాగించి ప్రభుత్వం వర్గాల కళ్ల తెరిపించి పేదలకు న్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులందరీ మీద ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో పేదలకు అన్యాయం జరిగితే ఊరుకుండేది లేదని కూడా జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. జగన్ పాద యాత్రలో రాష్ట్రపార్టీ మహిళా నాయకురాలు షమీం అస్లాం తో పాటు మదనపల్లె కు చెందిన పలువురు పేద మహిళలు పెద్దఎత్తున పాల్గొనడం విశేషంగా ఆకర్షించింది.

యస్వీయూ 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించినర వీ.సీ

తిరుపతి టౌన్, జనవరి 01, మనం న్యూస్ః శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాల యం ముద్రణాలయంలో అందంగా ముద్రించిన 2018వ సంవత్సరం కాల మాన పట్టికను (క్యాలెండర్) ఉపకులపతి ఆచార్య ఆవుల దామోదరం మాధ్యాహ్నం 1గంటకు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఆవుల దామోదరం మాట్లాడుతూ సుదీర్ఘ చరిత్ర కలిగిన యస్వీయూలో 2016వ సంవత్సరం నుంచే క్యాలెండర్‌ను, డైరీని ముద్రించి విశ్వవిద్యాలయ ఉద్యోగులందరికీ ఇస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు విశ్వ విద్యాలయం సమిష్టిగా అవిరళ కృషి చేస్తూవుందని, ఆ కృషి ఫలితంగానే 2017వ సంవత్సరంలో సాధించిన ర్యాంకుల్లో రెండు తెలుగు రాష్ట్రాలలోను, దక్షిణ భారత దేశంలో మొదటి స్థానంలో నిలిచామని అలాగే ఇంజనీరింగ్‌లో కూడా మనమే నెంబర్‌వన్ అని ఎ ప్లస్ గ్రేడ్‌ను సాధించామని పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి విశ్వ విద్యాలయ ర్యాంకుల సాధ నలో మన విశ్వవిద్యాలయం, అగ్రగామిగా నిలవాలంటే ప్రిన్సిపాల్సు, శాఖాధి పతులు, ఆచార్యులు ఈ శాఖ తమ సొంతం అని భావించి కష్టపడి పనిచేస్తేనే అది సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఇప్పటికే యస్వీయూలో సి.బి.యస్ ప్రవేశపెట్టామని, బోధన, పరిశోధ నల్లో నాణ్యత పరంగా పటిష్టంగా వున్నామని అంతర్జాతీయ విశ్వవిద్యాలయా లతో ఒప్పందాలు కుదుర్చుకొని అక్కడి విద్యార్థులు, ఆచార్యులకు మన విశ్వ విద్యాలయం వైపు ఆకర్షించే విధంగా కృషి చేస్తే మనం అనుకున్న ర్యాంకులను సాధించవచ్చన్నారు. విదేశాల నుంచి ఇక్కడకి వచ్చే విద్యార్థులకు ఇప్పటికే వసతి సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఈ ఆవిష్కరణ సభలో రెక్టార్ ఆచార్య యం. భాస్కర్, రిజిస్ట్రార్ ఆర్.కె. అనురాధ, క్యాలెండర్ కమిటీ సభ్యులు ఆచార్య సుధీర్, ప్రిన్సిపాల్సు, ఆచార్య సవరయ్య, త్యాగరాజు, కుమా రస్వామి, బాలాజీ ప్రసాద్, పద్మనాభం, రామకృష్ణన్, చెంగయ్య, దివాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు

ఆరోగ్యశ్రీ పథకాల [illegible] తో, మాతశిశు మరణాల తగ్గింపు సాధ్యం

- గుర్తించడంలో విజిలెన్స్ అధికారుల వైఫల్యం
- స్థానికులకు మాత్రం అనుమతివ్వని సెక్యూరిటీ

[illegible] పథకాల సద్వినియోగముతో మాతశిశు మరణాల అదుపు సాధ్యమనిడాక్టర్ యుగాంధర్ తెలిపారు.గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిని [illegible] సరి సమీకా సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వము మాతశిశు, సంక్షేమం [illegible] ణిలకు వెద్య పరీక్షలు సేవలు పూర్తిగా ఉచితముగా




[illegible] విజిలెన్స్ అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. అసలు తిరుమల కొండకు కేక్‌లు అనుమతించకుండా గత కొద్ది రోజు లుగా [illegible] తారని ఇది మాంసాహారంతో సమానం [illegible] తిరుమల పుణ్యక్షేత్రానికి అనుమతించే ప్రసక్తి లేదని టిటిడి విజిలెన్స్ అధికారులు అభ్యంతరం వ్యక్తం [illegible]

ఆరెమ్మ పార్థీవదేహాన్ని సందర్శించిన ఆర్.వి.సుభాష్ చంద్ర బోస్

[illegible], డిసెంబరు 19, (మనం న్యూస్)ః ఈ రోజు ఉదయం గుండుగల్లు [illegible] కుమార్ గారి తల్లి చిన్నఆరెమ్మ స్వర్గస్తులైనారు.కావున తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కోశాధికారి ఆర్ వి సుభాష్ చం[illegible] పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈకార్యక్రమంలో శ్రీనివాసుల [illegible] కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగి కలత్తూరు మునిక్రిష్ణ హఠాన్మృతి

పరామర్శించిన టిడిపి నాయకులు



చంద్రగిరి, జనవరి 01, మనం న్యూస్ః చంద్రగిరి కొత్తపేట [illegible], అంకాళమ్మ గుడి వీధిలో నివాసముంటున్న కలత్తూరు మునిక్రిష్ణ (89) ఆదివారం రాత్రి 2.30 గంటల సమయంలో [illegible] మృతి చెందారని [illegible] తెలిపారు. సోమవారం మధ్యాహ్నం దహన [illegible] రు. మునిక్రిష్ణ తిరుపతిలోని మున్సిపాలిటి కార్యాలయంలో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారన్నారు. [illegible] రాజా, రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు శిరీష్

ఈనెల 21వ తేదిన వైయస్ఆర్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎమ్మెల్యే సునీల్ కుమార్

దినఫలం (జనవరి 2)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ట 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కేకులను కట్ చేసిన ఎమ్మెల్యే

రాయచోటి, జనవరి 1, మనం న్యూస్:వైఎస్ఆర్‌టీపీ, ఎస్టీయూ, ఆర్‌జేయూపీ తదితర ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకులను ఆయన కట్ చేశారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం వైసీపీ కృషి చేస్తుందన్నారు. సీపీఎస్ రద్దుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఆర్టీసీ, మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



జేఎంఎస్ ఆధ్వర్యంలో

జగన్, మిథున్, శ్రీకాంత్(జేఎంఎస్) ఆధ్వర్యంలో వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా భారీ కేకును కట్ చేయించారు. వైసీపీలో యువతకు పెద్దపీట వేస్తామన్నారు. జేఎంఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు ఫయాజుర్‌రెహమాన్, నాయకులు ఆఫ్జల్‌అలీఖాన్, లక్కిరెడ్డిపల్లె జడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ రెడ్డయ్య, అన్వర్‌బాషా, జాఫర్, సర్పంచ్ ఉమాపతిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీలు ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, మాజీ జడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డెన్న, కంచంరెడ్డి, మోక్షిత్, వడ్డే వెంకటరమణారెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, కిశోర్, పాల వెంకటరమణనాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, శెట్టిపల్లె సర్పంచ్ రేవతి, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవతా సంస్థ సేవలను విస్తరిస్తాం



రాయచోటి, జనవరి 1, మనం న్యూస్:గత యేడులాగే ఈ యేడు మానవతా సంస్థ సేవలను విస్తరిస్తామని మానవత సంస్థ అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, సంస్థ ఛైర్మన్ శివగంగిరెడ్డిలు తెలిపారు. సోమవారం స్థానిక ప్రతిభా జూనియర్ కళాశాల నందు మానవతా ఎక్జిక్యూటివ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2017వ సంవత్సరం సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని సమీక్షించి 2018 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక గురించి ప్రణాళికలను తయారు చేయడం జరిగింది. అనంతరం కొత్త సంవత్సరం ప్రజలు శాంతి సుఖసంతోషాలతో 2018ని గడపాలని కోరుతూ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా శాంతి ర్యాలీ ఛైర్మన్ సహదేవరెడ్డి, డైరెక్టర్లు లోకనాథరెడ్డి, వెంకటరమణ, షకీల్, సంఘ సభ్యులు షేక్ మహబూబ్‌బాషా, నారాయణరెడ్డి, శేషారెడ్డి, వెంకటేష్, రెడ్డప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులకు బట్టలు పంపిణీ చేసిన బత్యాల

రైల్వే కోడూరు జనవరి 1 మనం న్యూస్ : మండలంలో సోమవారం ఉదయం 2018 నూతన సంవత్సర వేడుకల శుభ సందర్భంగా మండల వ్యాప్తంగా మొత్తం అన్ని గ్రామ పంచాయితీలలోని గిరిజన (ఎస్టీ) విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు అనంతరాజుపేట గ్రామ పంచాయితీ పరిధిలోని ఎస్టీ మినీ బాలికల గురుకుల పాఠశాలలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయలు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. సుమారు 2 వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థినీ, విద్యార్థులలో విద్యాభివృద్ధిని, అక్షరాస్యతను పెంచడానికి బత్యాల తీవ్రంగా కృషి చేస్తున్నారు. గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులలో చైతన్యం పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి గిరిజనులలో అవగాహన పెంచుతున్నారు. ఎస్టీ మినీ బాలికల గురుకులం వద్ద జరిగిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసిన గిరిజనులను అదుపు చేయడం బత్యాల అనుచరవర్గానికి సాధ్యం కాలేదు. బత్యాల మాకు దేవుడు, ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ఆయన వెంటే ఉంటామని గిరిజనులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బత్యాల అనుచర వర్గం కట్టా గుండయ్య నాయుడు, శ్రీకారపు శివయ్య, కస్తూరి సుధాకర్, పోతురాజు నవీన్, మండలాధ్యక్షురాలు అనసూయ, మావిళ్ళ సుబ్రమణ్యం, జోగినేని చలపతి, కానగల సుబ్బరాయుడు, గౌనూతల ప్రభాకర్, కనుపర్తి సుబ్బరాయుడు, జ్యోతి మల్లీశ్వరి, జ్యోతి రామకృష్ణ, బత్యాల యూత్ శ్రీకారపు మస్తాన్ రాయల్, సవరం మునీశ్వర, భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేతల వద్ద కార్యకర్తల శుభాకాంక్షల సందడి

రైల్వే కోడూరు జనవరి 1 మనం న్యూస్ :నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉదయం తమ నేతల వద్ద కార్యకర్తల శుభాకాంక్షల సందడి నెలకొంది. శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు, కట్టా బాలాజీనాయుడులను కలిసి పూలబొకేలు, కొంత మంది పూలమాలలు, మరికొంతమంది శాలువాలు కప్పి స్వీట్లు అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే అనుచరులు సుధాకర్ రాజు, చెంచురెడ్డి, పర్వత విజయ్ కుమార్ రెడ్డి, పర్వత విజయ్ కుమార్ రెడ్డి, పర్వత నరసింహారెడ్డి, మందల నాగేంద్ర, హరికృష్ణారెడ్డి, సీహెచ్ రమేష్ బాబు, జెడ్పీటీసీ రాజేశ్వరి, కోడూరు సుబ్రమణ్యం, సుదర్శన్ రాజు, మందల శివయ్య, ఇనమాల మహేష్, రౌఫ్, ఆవుల రవి, రత్తయ్య, మోదుగుల కిషోర్, బత్యాల అనచరవర్గం శ్రీకారపు శివయ్య, కస్తూరి సుధాకర్, పోతురాజు నవీన్, కానగల సుబ్బరాయుడు, మావిళ్ళ సుబ్రమణ్యం, నార్జాల హేమరాజు, కస్తూరి విశ్వనాథ నాయుడు అనుచరులు వెంకటేశ్వర రాజు, గడికోట సుబ్బరాయుడు, హస్తి చంద్రశేఖర్ రాజు, రవి కుమార్ రాజు, వేమన సుబ్రమణ్యం నాయుడు, బత్తిన గంగయ్య యాదవ్, ప్రభాకర్ యాదవ్, పోగూరి శివయ్య తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి సందడి చేశారు.

బ్యాంకు ఖాతాదారుల అభివృద్ధే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ లక్ష్యం

రైల్వే కోడూరు జనవరి 1 మనం న్యూస్ :ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాదారుల అభివృద్ధే ఏపీజీబీ (రైల్వే స్టేషన్ రోడ్డు) మేనేజర్ ఆర్‌సీ శ్రీనివాస రావు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసి 1 జనవరి 2018 సోమవారం నాటికి 2 సంవత్సరాలు పూర్తి చేసుకుని 3వ సంవత్సరంలోకి అడుగెడుతున్న శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన ఖాతాదారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ 2400 అకౌంట్ల ద్వారా లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. పద్నాలుగున్నర కోటి రూపాయలు బిజినెస్‌లో దూసుకుపోతున్నామన్నారు. మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్, లాకర్ సౌకర్యం ఖాతాదారులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు.ఎల్‌బీసీ బ్రాంచ్ మేనేజర్ సూర్యనారాయణ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులందరూ బ్యాంకులలో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకులకు సహకరించాలన్నారు. బ్యాంకులలో నమ్మకాలు పెంచుకోవాలన్నారు. నమ్మకం పెంచుకున్నప్పుడే అభివృద్ధికి సాకారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ వెంకట రెడ్డి,అటెండర్ గుణశేఖర్,సుబ్బరాయుడు, యుగంధర్,బ్యాంకుఖాతాదారులు,సుధాకర్‌రాజు,సుబ్బరామిరెడ్డి,కేవీన్‌పొన్నురంగన్ గౌడ్ (మురగన్ స్వీట్),గౌనూతల ప్రభాకర్ పాల్గొని విజయవంతం చేశారు.

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న శ్రీకోందండ రామాలయం





ఒంటిమిట్ట, జనవరి 1 (మనం న్యూస్):దేశంలో రెండో అయోధ్యగా, నవ్యాంధ్రలో కడపజిల్లాలో ఒంటిమిట్ట కోదండరామాలయం విరాజల్లుతోంది. నవ్యాంధ్రలో ఆంధ్రా భద్రాద్రిగా, భక్తుల ఆరాధ్య దైవంగా వెలుగుతోంది. కడపచెన్నై రహదారిలో ఒంటిమిట్ట కోదండరామాలయం భక్తులకు దర్శనమిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భద్రాచలం తెలంగాణరాష్ట్రంలోకి విలీనం కావడంతో ఆంధ్రప్రదేశ్‌లో ఘనమైన చరిత్ర ప్రాచూర్యం కల్గిన ఒంటిమిట్ట కోదండరామాలయంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రా భద్రాద్రిగా గుర్తించింది. ప్రతిఏటా బ్రమ్మెత్సవాలను అధికార లాంచనాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. తిరుమలతిరుపతి దేవస్థానం రూ. 100కోట్లతో అభివృద్ధిపనులు చేపట్టడానికి శ్రీకారం చుట్టింది. కోదండరాముని బ్రమ్మెత్సవాలను పురస్కరించుకుని సీతారాముల కళ్యాణానికి రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ముత్యాల తలంబ్రాలను, పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నారు. ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని దేవాదాయ ధర్మాదయశాఖ నుంచి 2015లో తిరుమలతిరుపతి దేవస్థానం లో విలీనం చేసింది.

కోదండరామాలయ చరిత్ర

ఒంటిమిట్ట కోదండరామాలయం మూడువైపులా మూడు గోపురాలతో భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. రామాలయంలోకి వెళ్లేముందు 164 అడుగులు ఎతైన గాలిగోపురం భక్తులను ఆకట్టుకుంటుంది. గాలిగోపురంలో శిల్పాలు చెక్కిన శిల్పులు మనకళ్ళముందు లేకపోవచ్చు. ఒకేశిల్పంలో ఏనుగు, ఆవుచూసి భక్తులు మంత్రముగ్దులు కావాల్సిందే.

కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన బ్యాంక్ మేనేజర్

నందలూరు, జనవరి 1 (మనం న్యూస్):2018 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని ఆటలతో ప్రారంభించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ శేషగిరి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి రైల్వే కేంద్రంలోని షెటిల్ కోర్టు నందు అర్ధరాత్రి 12 గంటలకు కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెటిల్ కోర్టు అధ్యక్షులు పిఈకె మూర్తి ఆధ్వర్యంలో ఈ షెటిల్ మ్యాచ్‌లను జరిపించడం, ఇక్కడ కామెంటరేట్‌గా వ్యవహరించిన బాలాజీ శివశంకర్, రవిశంకర్, మ్యాచ్‌లకు సహకరించిన లోకో పైలెట్స్ ఆది, శివ, డిస్ట్రిబ్యూటర్ ఫైయాజ్, ఎఆర్ టెక్స్‌టైల్స్ అధినేత అయూబ్, ఒంటిమిట్ట ఎఎస్ఐ శ్రీధర్‌బాబు, యువకులు తేజ, హరి అందరికీ కృతజ్ఞతలు, అభినందనలని తెలియజేశారు. ఈ నేపధ్యంలో శేషగిరి మాట్లాడుతూ నేటి యువకులు సమయాన్ని వృధా చేస్తూ జల్సాలకు అలవాటు పడుతున్నారని ఇది తప్పు అని అన్నారు. సరైన సమయంలో కాలాన్ని అనగా విద్యార్ధి దశలో విద్య, ఆటల సమయంలో ఆటలు, విజ్ఞానం సమయంలో గణితం, సైన్స్, కంప్యూటర్ లాంటిపై దృష్టి పెట్టాలని అన్నారు. పోయిన సమయం తిరిగి మనకోసం రాదని ఆ సమయాన్ని సక్రమంగా వినియోగించుకొన్నవారే ఉన్నతాభివృద్ధికి చేరుకొంటారన్నారు. కార్యక్రమంలో షెటిల్ అభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు రేషన్ కార్డులు

నందలూరు, జనవరి 1 (మనం న్యూస్):మండలంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న అర్హులైన పేదలకు వంద రేషన్ కార్డులను జన్మభూమి కార్యక్రమం ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని తహశీల్దార్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి అధికారులకు, ప్రజలకు, రేషన్ డీలర్లకు, అన్ని పార్టీల నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు లేని అర్హులైన పేదవారు చెంచ్చులు, యానాదులు, సంచార జీవనం చేయి షెడ్యూల్ తెగలకు సంబందించిన వారు, హిజ్రాలు, కుటుంబ సభ్యుల గ్రూప్ ఫోటో, ఆధార్ జిరాక్స్ కాపీలు, కరెంటు బిల్లు లేక ఎన్నికల గుర్తింపు కార్డులో మండల నోడల్ అధికారులకు దరఖాస్తులు అందించాలని అన్నారు. ఈ అవకాశాలను అర్హులు ఉపయోగించుకోవాలని కోరారు.

నేడు కొంగళవీడులో జన్మభూమి మా ఊరు

బద్వేలు , జనవరి01 (మనం న్యూస్):మండలంలోని కొంగళవీడులో మంగళవారం నాడు జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేసు తెలిపారు. ఉదయం 10గంటలకు జరిగే కార్యక్రమానికి ఈ కార్యక్రమాని అన్నిశాఖల అధికారులు హాజరవుతారని ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో ఇచ్చినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. అలాగే పట్టణంలోని 1,2,3 వార్డులకు సంబంధించి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శివరామిరెడ్డి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను కార్యక్రమానికి హాజరయ్యే సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చన్నారు.

బీసీల రాజకీయ ఎదుగులకు ప్రభుత్వం చేయూతనందించాలి



బద్వేలు , జనవరి01 (మనం న్యూస్):సమాజంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందించడంతో పాటు వారి అభివృద్ధికి దోహదపడాలని ఎంబీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బీసీ.రమణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బీసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల భారత స్వాతంత్ర్య కాలంలో బీసీలకు రాజ్యాంగం ప్రాతిపదిక ఫలాలు తక్కువగా అందాయన్నారు.

కేంద్రంలో దాదాపు 260బీసీ కులాలు ఉన్నాయని, 1400 కులాలవారు ఇంతవరకు రాజ్యాంగ పదవులు అనువిభవించారని, దీనిని గుర్తించి వర్గీకరణ చేపట్టి త్వరిత గతిన పూర్తిచేయడం స్వాగతించదగ్గ విషయమన్నారు. సామాజిక, ఆర్ధిక, రాజకీయ అట్టడుగు వర్గాలను గుర్తించి వారి ఆర్ధిక, రాజకీయ అభివృద్ధికి కృషిచేయడం గమనార్హమన్నారు.

అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలను ఏకతాటిపైకి తెచ్చేందుకు కృషిచేస్తున్నారన్నారు.

ఈ సంవత్సరంలో అయితే బీసీలకు అభివృద్ధి ఫలాలను అందుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంతకు ముందు జనవరి 1 శుభాకాంక్షలు తెలుపుతూ బీసీ నాయకులతో కలిసి కేక్‌ను కట్‌చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి బోలా నారాయణ, ఉపాధ్యక్షులు హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి మా ఊరు కార్యక్రమం

బ్రహ్మంగారిమఠం , జనవరి01 (మనం న్యూస్):మండలంలో ఉన్నటువంటి సోమిరెడ్డిపల్లె గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. కావున సోమిరెడ్డిపల్లె పంచాయతీలోని గ్రామస్థులు ప్రతి ఒక్కరూ జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొనాలని తమ సమస్యలను ఈ కార్యక్రమంలో తెలియజేసుకోవాలని ఆయన తెలిపారు.

కడప

ఘనంగా నూతన సంవత్సర సంభరాలు

నందలూరు, జనవరి 1 (మనం న్యూస్):నందలూరు మండలం దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని, శ్యాంప్రసాద్ రూర్బన్ మిషన్ ద్వారా వంద కోట్ల రూపాయల నిధులతో నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధిని సాధించబోతుందని ఎంపిపి మేడా పద్మజ పేర్కొన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఆమె సింగిల్ విండో అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిడిఓ మల్లీశ్వరి, తహశీల్దార్ దార్ల చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి, నూతన సంవత్సర సంబరాలను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఎంపిపి మేడా పద్మజ మాట్లాడుతూ సంక్రాంతికి ముందు వచ్చే అతిపెద్ద పండుగ జన్మభూమి మా ఊరు, ఈ పండగకి తెలుగువారు ఎక్కడ ఉన్నా సొంత ఊరుకు వచ్చి సంబరాలను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఇతర దేశాలలో, ఆర్ధికంగా పూర్తిగా అభివృద్ధి చెందినవారు సొంత గడ్డ రుణం తీర్చుకొని మండలాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

1996 నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి కోసం బలమైన పునాదులు వేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత పదేండ్లలలో రాష్ట్రం అభివృద్ధిలో వెనకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 తర్వాత రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారు కుదేళ్ళయ్యారని చింతించారు. 60 ఏండ్లుగా శ్రమించి నిర్మించుకొన్న, సంపాదించుకొన్న సంస్థలన్ని కోల్పోవడం జరిగిందన్నారు. రాజధాని ఎక్కడో తెలియని పరిస్థితిలో అప్పుల భారంతో దిక్కుతోచని స్థితిలో మనం బయటకు వచ్చామని అన్నారు. 16 వేల కోట్ల లోటు బడ్జెట్, చిన్నా బిన్నమైన పాలన వ్యవస్థ, అంతట అయోమయం నెలకొన్న సమయంలో చంద్రబాబు రాష్ట్ర పగ్గాలు చేపట్టి పాలించడం సామాన్య విషయం కాదని తెలియజేశారు. ఇంతగడ్డు పరిస్థితిలో సైతం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చంద్రబాబు వెనుకంజ వేయలేదని అన్నారు. రాజంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డిల సహకారంతో మండలంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధిని చేయడం జరిగిందని తెలియజేశారు. మండల ప్రగతే ధ్యేయంగా తనతో పాటు పనిచేస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. నందలూరును వంద కోట్ల నిధులతో దేశంలోనే అత్యుత్తమ నమూనాగా నిలపాలన్నదే తన ఆకాంక్షని ఎంపిపి మేడా పద్మజ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు మున్వర్‌బాష, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు తాటి సుబ్బరాయుడు, మాజీ ఎంపిటిసి పఠాన్ అక్బర్‌ఖాన్, టిడిపి నాయకులు, మండలంలోని అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మరింత సహకారం అందించండి

నందలూరు, జనవరి 1 (మనం న్యూస్):మండల అభివృద్ధికి మరింత సహకారం అందించాలని జడ్‌పిటిసి శివరామరాజు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సమ్మెట శివప్రసాద్‌లు రాజంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డిని కోరారు. సోమవారం రాజంపేట పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిధి గృహంలో ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి, సమ్మెటలు నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సహకారంతో తాము గెలిచినప్పటి నుండి మండలాభివృద్ధికి కోట్ల రూపాయలతో అభివృద్దిని చేయడం జరిగిందని అన్నారు. ఈ అభివృద్ధికి ఎమ్మెల్యేతో పాటు సింగిల్‌విండో అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి మేడా పద్మజ, మండల అధికారుల సేవలు మరవరానివని ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా తమ పంచాయతీలో, మండలంలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయని, శ్యామ్‌ప్రసాద్ రూర్బన్ మిషన్ వంద కోట్ల రూపాయల నిధులతో మండలాభివృద్ధికి సహకరించాలని పై వారందరిని కోరినట్లు తెలిపారు. తమ కోరికపై వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ తాను నియోజకవర్గాన్ని అత్యంత అభివృద్ధి చేయడం జరిగిందని, నందలూరు మండలం తన సొంత మండలమని, అందుకోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో వంద కోట్ల రూపాయల ప్రాజెక్టును సాధించడం జరిగిందని అన్నారు. ఆ నిధులతో మండలాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతామని ఎమ్మెల్యే తమతో చెప్పినట్లు జడ్‌పిటిసి, సర్పంచ్‌లు తెలిపారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు నారపుశెట్టి శివకుమార్, వార్డు మెంబర్ తోట శివశంకర్‌లు పాల్గొన్నారు.


సుందర నందనంగా నగర వనం

- కొనసాగుతున్న పనులు
- ప్రజలకు ఆహ్లాదం కలిగించనున్న వనం
- ఎదురు చూస్తున్న ప్రజానీకం

కడప,జనవరి 1 మనం బ్యూరో న్యూస్ :నగర ప్రజలు బయటకు వెళ్లి ఆహ్లాదంగా, ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో గడిపేందుకు పెద్దగా అవకాశాలు లేవు. కేవలం ఇంటిలోనే ఉండి టీవీలైనా చూసుకుంటు గడపాల్సిన పరిస్థితి నెలకొంది. కుటుంబ సభ్యులతో కలిసి ఆరు బయట ఆహ్లాదంగా, ఉల్లాసంగా గడిపేందుకు కడప నగరంలో రెండు పార్కులు , శిల్పారామం మినహా ఇతరత్రా సౌకర్యాలు ఏమీ లేవనే చెప్పవచ్చు. ఇందులో ఒకటికో ఆపరేటివ్ కాలనీ వద్ద ఉన్న నెహ్రూ పార్కు కాగా రెండవది రాజీవ్ మార్గంలో ఉండే రాజీవ్ పార్కు ప్రధానమని చెప్పవచ్చు. రిమ్స్ వద్ద శిల్పారామం నెలకొని ఉంది. ఈ మూడు మినహా ప్రజలకు ఆరు బయట గడిపేందుకు వేరే ఇతర సౌకర్యాలు లేవు. కారణంగా ప్రజలు ఇళ్లకే అత్తుకుపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్ని సార్లు వెళ్లినా అదే ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పాలకొండల వద్ద నగర వనం ఏర్పాటవుతోంది.ఇప్పటికే పనులు జరుగుతున్నాయి. గత సంవత్సరం డిసెంబర్‌కే పనులు పూర్తి కావాల్సి ఉంది. కొన్ని అనివార్య కారణాల వల్ల నగర వనం పనులు వేగంగా జరగడం లేదు.







అయితే అధికారులు మాత్రం త్వరలోనే నగర వనం పనులు పూర్తి అవుతాయని చెబుతున్నారు. కాగా వన సంరక్షణ భావాన్ని పెంపొందించే దిశగా ప్రజలకు అవగాహన కల్పించడం, ఉత్తమ ఆహ్లాదకర వాతావరణం కల్పించడం వంటి ఉద్దేశాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నగర వనం పథకం ముందుకు సాగడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కేటాయించిన నిధులను సకాలంలో విడుదల చేయకపోగా, అరకొర నిధులతో కాలం గడుపుతుండడం వల్ల పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ప్రకృతి ప్రేమికులు, నగర వాసులు పనులు ఎప్పుడు పూర్తి అయ్యేనా అని ఎదురు చూస్తున్నారు. పనులు ఏమాత్రం ముందుకు సాగకపోవడం పట్ల ఒకింత నిరుత్సాహానికి గురవుతున్న వైనం నగరంలో కనిపిస్తోంది. కాగా త్వరలో నగర వనం ప్రారంభిస్తామని కడప అటవీశాఖాధికారులు తెలుపుతున్నారు. నేటి ఆధునిక యుగంలో సాంకేతికత పెరిగిన నేపథ్యంలో మనిషి యాంత్రిక శక్తి వేగానికి అనుగుణంగా పనిచేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో సగటు మనిషిపై ఒత్తిడి రోజు రోజుకుపెరుగుతోంది. దీని వల్ల మనిషి ప్రశాంతతను కోల్పోతున్నాడు. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంది. దీనికి తోడు మనిషి స్వార్థానికి ప్రకృతిని బలి చేస్తున్న వైనం జిల్లాలోఎక్కువగా కనిపిస్తోంది. కొంత మంది స్వార్థ పరులు అటవీ సంపదను నరికి ప్రకృతి వినాశనానికి పాల్పడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అడవులను విస్తరించిరాయలసీమ ప్రాంతంపై దృష్టిసారించి వాటి సంరక్షణ కోసం ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆహ్లాదకర వాతావరణం కల్పించడంతో పాటు రాయలసీమ జిల్లాలు కర్నూలు, చిత్తూరు, తిరుపతి నగరాలలో నగర వనం పథకానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కడప నగరంలోని కొత్త రిమ్స్ దగ్గర ఉన్న పాలకొండ వద్ద ఉన్న 6.25 ఎకరాలస్థలాన్ని కేటాయించారు. ఈ పథకానికి 2015 అక్టోబర్‌లో శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి చేతుల మీదుగా శిలాఫలకాన్నిఏర్పాటు చేశారు. ఈ పథకాన్ని పూర్తి చేయడానికి రూ.1.50 కోట్లు కేటాయించారు. నగర వనంలో వ్యాహ్యాలి కోసం వాకింగ్ పాత్, సైక్లింగ్ పార్కు, వాచ్ టవర్, హిల్ వ్యూపాయింట్, యోగా నిలయం, ఎన్విరాన్ మెంటల్ ఇంటర్ పెటేషన్, తాగునీరు, మూత్ర శాలలతో పాటు పిల్లలు ఆడుకునేందుకు 20 రకాల ఆట వస్తువులను, పరికరాలను ఏర్పాటు చేయనున్నారు.ప్రస్తుతం వీటి ఏర్పాట్లు, నిర్మాణ పనులు వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. నగర వనంలో ప్రవేశించడానికి ప్రజల నుంచి ప్రవేశ రుసుంను అమలు చేయనున్నట్లుసమాచారం. రుసుం రూపంలో వచ్చిన ఆదాయాన్ని నగర వన నిర్వహణ కోసం వినియోగించనున్నట్లు తెలిసింది. పనులు ప్రారంభించి దాదాపు సంవత్సరం కావస్తోంది. ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు. ఈ పథకం కోసం రూ.1.50 కోట్లు కేటాయించారు. ఇప్పటి వరకు రూ.70 లక్షలు మాత్రమే విడుదల చేశారు. పనులు ప్రాథమిక దశలోనే కొనసాగుతున్నాయి.ఇలానే పనులు సాగితే ఇప్పట్లో పూర్తి అయ్యే పరిస్థితి కనుచూపు మేరలో కూడా కనిపించడం లేదు.

మందకోడిగా నగర వనం ప్రారంభం:

పాలకొండ రిజర్వు అటవీ ప్రాంతం పరిధిలో కడప శివారులోని పోలీస్ శిక్షణా కేంద్రం వద్ద 250 హెక్టార్లలో నగర వనం నిర్మిస్తున్నామని కడప డివిజన్ అటవీ శాఖాధికారులు తెలిపారు.ప్రస్తుతం 150 హెక్టార్లలో మొక్కలు నాటామని చెప్పారు. హెక్టార్‌లో 11 వందల మొక్కలు నాటామని చెప్పారు. రూ.1.50 కోట్లతో నగర వనాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. నగర ప్రజలకు

ఈ వనం ఎంతో ఆహ్లాదం కల్పిస్తుందన్నారు. అడవుల ఉపయోగాలు, అడవుల్లో ఎలాంటి మొక్కలు పెరుగుతాయనే విషయాలు ఇక్కడ తెలుసుకోవచ్చు. నడకతో పాటు సైకిల్ కూడా తొక్కవచ్చు. యోగా, ధ్యానం వంటి వాటికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదొక కొత్త ప్రపంచంలా ఉంటుందని నగర వనానికి వచ్చిన వారి కోసం క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగర వనం చిన్న రామోజీ ఫిల్మ్ సిటీలా ఉంటుందన్నారు. అక్కడే కొండపైకి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేశామన్నారు. కొండలపైకి వెళితే కడప నగరం మొత్తం కనిపిస్తుందన్నారు. పచ్చదనానికి మారుపేరుగా నగర వనం కానుందని పేర్కొన్నారు.



శ్రీ కపిలేశ్వరాలయంలో ముగిసిన తెప్పోత్సవాలు

తిరుపతి టౌన్, జనవరి 01, మనం న్యూస్: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఐదు రోజుల పాటు జరిగిన తెప్పోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. చివరిరోజు సాయంత్రం 6.30 నుండి 7.30 గంటల వరకు శ్రీచండికేశ్వరస్వామివారు, శ్రీచంద్రశేఖర స్వామివారు తెప్పలపై తొమ్మిది చుట్లు తిరిగి భక్తులకు దర్శనమివ్వనున్నారు. తెప్పోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శ్రీ వినాయకస్వామివారు, రెండవ రోజు శ్రీ సుబ్రమణ్య స్వామివారు, మూడవ రోజు శ్రీ సోమస్కందస్వామివారు, నాలుగో రోజు శ్రీ కామాక్షి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాగా, జనవరి 2వ తేదీన ఆరుద్ర దర్శన మెత్సవం సందరేంగా ఉదయం 5.30 నుండి 9.30 గంటల వరకు శ్రీ నటరాజస్వామివారు, శ్రీ శివగామి అమ్మవారు, శ్రీ మాణిక్యవాసగ స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధులలో ఊరేగించనున్నారు.







టీడీపీ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



- మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 01:

గడచిన సంవత్సరం కంటే ఈ ఏడాది టీడీపీ ప్రభుత్వానికి ప్రజలు మరింతగా బ్రహ్మరథం పడతారని మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు కార్యకర్తల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ 2018వ సంవత్సరం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మరింత బాగుంటుందని అన్నారు. 2019లో ఎన్నికలు సమీపిస్తున్నందున పార్టీ పటిష్టతకు 2018వ సంవత్సరం ఎంతో కీలకమని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ఈ సంవత్సరం తెలుగుదేశం పార్టీ పటిష్టంగా వుండేలా కష్టపడి పని చేయాలన్నారు. నూతన ఆంగ్ల సంవత్సర వేడుకల్లో భాగంగా కామిరెడ్డి రాజారెడ్డి నివాసంలో భారీ కేక్‌ను కట్‌చేశారు. అనంతరం ఆయన అభిమానులు, గజమాలతో, శాలువాలతో ఘనంగా రాజారెడ్డితోపాటు ఆయన సతీమణి మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి భారతిలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, మాజీ టీడీపీ ఛైర్మన్ గూడూరు రఘునాథరెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రఘునాథరెడ్డి నివాసానికి చేరుకుని రఘునాథరెడ్డి దంపతులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా ప్రతి కార్యకర్త పనిచేయాలని రఘునాథరెడ్డి కార్యకర్తలకు సూచించారు. నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి నివాసంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ ఇన్‌చార్జ్ కమిషనర్ డి. ఉమామహేశ్వరరావు నేతృత్వంలో నగర పంచాయతీ సిబ్బంది, పాలక వర్గంమ ఛెర్‌పర్సన్ మైలారి శోభారాణి నివాసానికి చేరుకుని పుష్పగుచ్ఛాలు అందించారు. అనంతరం ఛెర్‌పర్సన్ మాట్లాడుతూ పాలకవర్గం, అధికారులు ఈ నూతన సంవత్సరంలో నగర పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఎఎంసి ఛైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి నివాసంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు పార్టీ నాయకుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ నూతన ఆంగ్ల సంవత్సర వేడుకల్లో టీడీపీ నాయకులు జడ్పీటీపి జయరాంప్రసాద్, మేనకూరు ఎంపీటీసీ చెన్న కేశవులు, సత్యం, ఖలీల్ రెహమాన్‌లతోపాటు ఇతర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

2019 ఎన్నికల్లో వైసీపీదే అధికారం

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట,మనం న్యూస్, జనవరి 01:

2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ ఆర్‌సిపిదే అధికారమని సూళ్లూరుపేట శాసనసభ్యులు కి లివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం ఆయన నివాసంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఈ ఏడాది అంతయూ వైఎస్ఆర్‌సిపికి చెందిన ప్రతి కార్యకర్తల పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేయాలన్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కార్యకర్తలు, నాయకులు పటిష్టంగా వుండాలని సూచించారు. ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు, ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్‌రెడ్డి పాద యాత్ర జిల్లాలో ప్రారంభమైన నాటి నుంచి ముగిసే వరకు కష్టపడి పనిచేయాలన్నారు. గ్రామ స్థాయిలో బూత్ కమిటీ సభ్యులు పార్టీ యొక్క నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. తద్వారా ప్రజల్లో వైఎస్ఆర్‌సిపి చేపట్టబోయే కార్యక్రమాలు గుర్తుండిపోతాయని అన్నారు. దీని ద్వారా 2019 ఎన్నికలకు ఓటర్లను పార్టీ గెలుపు కొరకు సంసిద్ధం చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ కేక్‌ను కట్‌చేసి గజమాలలతో, శాలువాతో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో వైఎస్ ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు కట్టా సుధాకర్‌రెడ్డి, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు కట్టా కమలాకర్‌రెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, 786 రఫీ, ఈదా రత్నశ్రీ, భవానీ శంకర్‌రెడ్డి, జరుగుమల్లి బాబు రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజశేఖర్‌రెడ్డి, డి.మధుసూదన్‌రెడ్డి, వాకాటి సుధాకర్‌రెడ్డి, పి.వాసుదేవరెడ్డి, బండి కిరణ్‌లతోపాటు అధికారులు, పార్టీ నేతుల, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే సంజీవయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
1) స్టాలిన్ 2) లెనిన్
3) మావోత్సేటుంగ్ 4) చౌఎన్‌లై

2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
1) గురు తేజ్‌బహదూర్
2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
4) గురు గోవింద్‌సింగ్

3. కిందివాటిలో సరైన జత ఏది?
1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
3) సర్ థామస్ హిస్లాప్ - పిండారులను అణిచి వేశాడు
4) పైవన్నీ సరైనవే

4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1881 2) 1882
3) 1883 4) 1884

5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
1) 1752 2) 1754
3) 1756 4) 1757

6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
1) బసవరాజు అప్పారావు
2) వెలగా వెంకటప్పయ్య
3) రావిచెట్టు రంగారావు
4) చెన్నాప్రగడ భానుమూర్తి

7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
3) సర్ ఆంథోనీ మాక్‌డొనాల్డ్ కమిటీ
4) సర్ జాన్ ఉడ్ కమిటీ

8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
1) మాదాల వీరభద్రరావు
2) చిలుకూరి వీరభద్రరావు
3) న్యాయపతి రాఘవరావు
4) వెన్నెలకంటి రాఘవయ్య

9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1908 2) 1910
3) 1912 4) 1914

10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
1) 1858 2) 1859
3) 1860 4) 1861

11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
1) తెనాలి 2) నూజివీడు
3) ప్రొద్దుటూరు 4) నంద్యాల

12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
1) అహ్మదాబాద్ 2) చంపారన్
3) ఎరవాడ 4) పోర్‌బందర్

13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
4) పాపినేని శివశంకర్

14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఖిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
1) సామ్ బిసాయ్ 2) సేవారాం
3) చిత్తర్‌సింగ్ 4) కన్ను

15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) పుణె 2) నాగ్‌పూర్
3) కటక్ 4) వారణాసి

16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
3) డ్యూక్ ఆఫ్ కానాట్
4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్

17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
1) 1928 మార్చి 23
2) 1928 ఏప్రిల్ 16
3) 1929 సెప్టెంబర్ 13
4) 1929 డిసెంబర్ 13

18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
1) మినూమసానీ
2) జయప్రకాశ్ నారాయణ్
3) అచ్యుత్ పట్వర్ధన్
4) ఎంఎన్ రాయ్

19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
3) డొక్క సీతమ్మ
4) న్యాయపతి కామేశ్వరి

20. కిందివాటిలో సరైన జత ఏది?
1) రాజేంద్ర సింహజీ - ఆపరేషన్ పోలో
2) బట్లర్ కమిటీ - 1927
3) సూర్యసేన్ - మాస్టర్ దా
4) పైవన్నీ సరైనవే

21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
1) 1601 2) 1602
3) 1604 4) 1606

22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరవేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్తుడు?
1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
3) ఇటలీ 4) పోర్చుగల్

23. రంగేలీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
1) రెండో అక్బర్ 2) షా ఆలం
3) మహ్మద్ షా
4) రెండో బహదూర్‌షా

24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
4) ఎ.వి. అలెగ్జాండర్

25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్

26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
1) 21 2) 23 3) 24 4) 26

27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) భారతీదేవి రంగా
3) దువ్వూరి సుబ్బమ్మ
4) దుర్గాబాయి దేశ్‌ముఖ్

28. కిందివాటిలో సరైన జత ఏది?
1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
2) రామకృష్ణ మిషన్ - బేలూరు
3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
4) పైవన్నీ సరైనవే

29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
1) డబ్ల్యూసీ బెనర్జీ
2) మదన్‌మోహన్ మాలవ్య
3) విఠల్‌బాయ్ పటేల్
4) మహ్మద్ ఇక్బాల్

30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్

31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
1) 15 2) 20 3) 25 4) 30

32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
3) అల్లూరి సీతారామరాజు మరణం
4) క్రిప్స్ రాయబారం

33. సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
1) లాలాలజపతిరాయ్
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) జార్జియాల్ 4) గోపాలకృష్ణ గోఖలే

34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
1) 1910 2) 1911
3) 1912 4) 1913

35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
4) జమ్నాలాల్ బజాజ్

36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
1) విఠలాలయం 2) పద్మమహల్
3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా

37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
1) శాంతిస్వరూప్ భట్నాగర్
2) జమ్నాలాల్ బజాజ్
3) ప్రఫుల్ల చంద్రరాయ్
4) అశుతోష్ ముఖర్జీ

38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
1) నికోలాయ్ మనుక్సి
2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
4) నికోలోకోంటి

39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
2) జాతీయ సమైక్యత దినోత్సవం
3) ప్రజాస్వామ్య పరిరక్షణ దినం
4) కిసాన్ దినోత్సవం

40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
1) బాలగంగాధర్ తిలక్
2) మహాదేవ గోవింద రనడే
3) డబ్ల్యూసీ బెనర్జీ
4) సురేంద్రనాథ్ బెనర్జీ

41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
1) కాశీనాథుని నాగేశ్వరరావు
2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
3) రాయప్రోలు సుబ్బారావు
4) గురజాడ అప్పారావు

42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
4) కార్నేలియా సొరాబ్జీ

43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
1) 1946 ఆగస్టు 18
2) 1945 అక్టోబర్ 18
3) 1945 ఆగస్టు 18
4) 1946 నవంబర్ 16

44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
1) మద్రాస్ 2) బెంగళూరు
3) బళ్లారి 4) కోయంబత్తూరు

45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1939 2) 1941
3) 1943 4) 1944

46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
1) యోగా దినోత్సవం
2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
3) కార్మిక దినోత్సవం
4) వ్యవసాయ విద్యా దినోత్సవం

49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
1) బిపిన్ చంద్రపాల్
2) బాలగంగాధర్ తిలక్
3) లాలాలజపతిరాయ్
4) అరవింద ఘోష్

50. హైదరాబాద్ కంటింజెంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
1) విలియం పామర్ 2) హెన్రీ రస్సెల్
3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్

51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
1) 1946 జులై 4
2) 1946 ఆగస్టు 14
3) 1946 సెప్టెంబర్ 16
4) 1946 అక్టోబర్ 4

50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
1) బనియా 2) తలవరి
3) దుబాసీ 4) కనకపిళ్లై

51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాఠాలు రాసిందెవరు?
1) రావి నారాయణరెడ్డి
2) చండ్ర రాజేశ్వరరావు
3) పుచ్చలపల్లి సుందరయ్య
4) తరిమెల నాగిరెడ్డి

52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్

53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
1) వరంగల్ జైలు
2) మామనూర్ జైలు
3) నిజామాబాద్ జైలు
4) చంచల్‌గూడ జైలు

54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
1) మీర్ మహబూబ్ అలీఖాన్
2) సికిందర్ జా
3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
4) అఫ్జల్ ఉద్దౌలా

55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
1) 1901 2) 1902
3) 1903 4) 1904

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4)2; 5)1;
6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 3;
11) 1; 12)1; 13) 4; 14) 2; 15) 1;
16) 3; 17) 3; 18) 2; 19) 4; 20)4;
21) 3; 22) 2; 23) 3; 24) 2; 25) 3;
26) 4; 27) 1; 28) 4; 29)2 ; 30) 4;
31) 2; 32) 2; 33) 1; 34) 1; 35) 4;
36) 2; 37) 4; 38) 1; 39) 3; 40)4;
41) 2; 42) 4; 43) 3; 44) 1; 45)1;
46) 4; 47) 3; 48) 2; 49)1; 50) 4;
51) 3; 52) 1; 53) 2; 54)1; 55)4.

The synonym of unstinted is

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The World Book Fair (1)/ to be held from January 6 to 14 (2)/ here is having (3)/ a dominant green theme. (4)/ No error (5)

2. Public Works Department officials (1)/ stepped up the discharge from the dam (2)/ to recharge groundwater table, (3)/ improve water supply and meet irrigation need. (4)/ No error (5)

3. A three-judge Bench of Supreme Court on Friday dismissed a petition (1)/ for "one nation, one education board" (2)/ to end disparity in knowledge dissemination (3)/ during the formative years of a child. (4)/ No error (5)

4. While the government is moving ahead(1)/ to implementing mandatory hallmarking of gold, (2)/ which is likely to impart transparency to the jewellery sector, (3)/ several in the trade are resisting its execution.(4)/ No error (5)

5. Drinking water pipes made of stainless steel for transporting water (1)/ are not only after filtration good for health (2)/ but also stop leakage of potable water, (3)/ a precious commodity today. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) People who believe in good luck are more optimistic, more satisfied with their lives, and have better moods.

B) Some encourage the belief in luck as a false idea, but which may produce positive thinking, and alter one's responses for the better.

C) In personality psychology, people reliably differ from each other depending on four key aspects: beliefs in luck, rejection of luck, being lucky, and being unlucky.

D) If "good" and "bad" events occur at random to everyone, believers in good luck will experience a net gain in their fortunes, and vice versa for believers in bad luck. Thus, a belief in good luck may actually be an adaptive meme.

E) According to this theory, one who ascribes their travails to "bad luck" will be found upon close examination to be living risky lifestyles.

F) Others feel a belief in luck has more to do with a locus of control for events in one's life, and the subsequent escape from personal responsibility.

6. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. Their bantering talk seemed ____, but in fact it masked an underlying ____.
1) hostile, antipathy
2) amicable, antagonism
3) jovial, assumptions
4) exasperating, frustrations
5) friendly, geniality

12. Iodine deficiency is ____ in these remote mountain regions; however, it is no longer ____ in the lowlands where iodized salt is available.
1) recorded, unusual
2) rare, sporadic
3) eradicated, common
4) endemic, prevalent
5) diagnosed, controlled

13. A sudden combustion broke ___ at the repository and forced the labourers to ____ the premises.
1) down, empty 2) out, evacuate
3) up, send 4) into, remove
5) even, vacate

14. The mission of cleaning up the Ganga will remain____ without first cleaning the Yamuna - the biggest ____of pollutants into the Ganga.
1) intact, provider
2) integral, supplier
3) vital, dealer
4) incomplete, contributor
5) prominent, trader

15. The Dutch environment is ___ for start-ups and the country ___ companies from all over the world.
1) conducive, attracts
2) favourable, resists
3) hopeful, denounces
4) hostile, draws
5) intimidating, magnetizes



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ ఇంగ్లిష్

Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The idea of holding the World Telugu Conference was first mooted during Sri P. V. Narasimha Rao's chief ministership. But the efforts could not succeed because of two movements. Afterwards Sri Jalagam Vengal Rao's ministry came into power. The government decided to hold the All India Telugu cultural conference to achieve the desired cultural unity. The All India Telugu cultural conference was held for a period of one week after the Ugadi Festival in 1974. Taking into account the enthusiasm that was manifest during the conference, it was decided to hold the First World Telugu Conference during the Ugadi Festival of 1975. Immediately the reception committee and various sub-committees were constituted and the work had been started in right earnest in the month of July 1974. Officials and non-officials, the ruling party and the opposition parties extended their **unstinted** cooperation in organizing the conference. The office of the reception committee started functioning under the guidance of the General Secretary in the Ravindra Bharathi auditorium in July 1974 itself. The Reception Committee was registered under Societies Registration Act. It was also decided to hold programmes like the following: processions, seminars, symposia, felicitations, cultural programmes, book publication, special postal stamp release, Telugus through the ages exhibition. Various sub-committees were asked to look after the planning and execution of these programmes. The expenditure was expected to be Rs. 30 lakhs. The state government released a special grant of Rs. 10 lakhs. It was decided to collect the rest of the money through advertisements, donations and cultural programmes by cine artistes. The government constituted the reception committees, the executive committee, 25 sub-committees and one coordination committee. To get the cooperation of Telugus in other states regional committees were also constituted. These regional committees were of great help in selecting the delegates to the conference, in organizing cultural programmes in those areas and in publishing souvenirs. The year 1975 was declared as the "Telugu Cultural Year" by the state government. Cultural festivals were conducted colourfully and enthusiastically at different places with the assistance of the Academies in the state to **arouse** enthusiasm among the people towards the ensuing First World Telugu Conference. The State Government had issued orders to sing the song "Ma Telugu Talliki Malle Poodanda" composed by Sri Sankarambadi Sundaracharlyulu, compulsorily, after "Vande Mataram" at all the public meetings from November 1. The publicity wing of the conference had published a number of articles for introducing the aims of the conference and the efforts being made for the success of the event. In this connection eight issues of "Telugu Vani", a renowned publication, were released once in ten days. Special supplements were brought out by many journals during the conference.

16. Which of the statements is true as per the passage?
a) The government decided to hold the All India Telugu cultural conference in order to reduce the differences.
b) The All India Telugu cultural conference was held for a period of one week preceding the Telugu New Year.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

17. Identify the wrong statement.
1) The First World Telugu Conference was held after the Ugadi Festival in 1974.
2) Regional committees were of great help in selecting the delegates to the conference.
3) There was great cooperation between the ruling party and the opposition parties in organizing the conference.
4) The government set up several committees to organize the event.
5) Sub-committees were assigned the task of planning and execution of programmes.

18. Which of the statements is true as per the passage?
a) The state government had issued orders to sing Vande Mataram at all the public meetings from November 1, composed by Sri Sankarambadi Sundaracharlyulu.
b) Singing of 'Ma Telugu Talliki Malle Poodanda' at all the public meetings from November 1 was made obligatory.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

19. The synonym of unstinted is:
1) Uncommitted
2) Apathetic 3) Casual
4) Generous 5) Lethargic

20. The antonym of arouse is:
1) Dampen 2) Awaken
3) Stimulate 4) Produce
5) Stir

Directions: (Q.No.21-23) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. This act was a signal to his victim's friends that he was someone to be reckon with.
1) reckoned with 2) reckon at
3) reckon for 4) reckoned too
5) No correction required

22. The language of Darwin was intelligible to experts and non-expert like.
1) to expert and non-experts likewise
2) to experts and non-experts like
3) to experts and non-experts alike
4) for expert and non-experts likely
5) No correction required

23. German leaders denounced the attacks and pleaded for tolerance.
1) denouncing the attacks and pleaded for tolerance
2) denounced the attacks and pleading by tolerance
3) denounced the attacks and pleads for tolerance
4) denounces the attacks and pleaded to tolerance
5) No correction required

KEY

1) 3	2) 4	3) 1	4) 2	5) 2
6) 5	7) 5	8) 3	9) 1	10) 4
11) 2	12) 5	13) 2	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 4	20) 1
21) 1	22) 3	23) 5		


కడప

బ్రహ్మంగారి సన్నిధిలో పోటెత్తిన భక్తులు



బ్రహ్మంగారిమఠం , జనవరి01 (మనం న్యూస్):మండల పరిధి లోని కాలజ్ఞానకర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నందు రాష్ట్ర నలుమూలల నుంచి బ్రహ్మంగారిదర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ మేరకు మఠం మేనేజర్ ఈశ్వరయ్యాచారి భక్తులకు అన్ని విధాలా వసతులు కల్పించారు. పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి స్వామివారిని గురించి అభివర్ణించారు. ఆలయ ప్రాంగణంలో కన్నుల పండుగగా భక్తులు పాల్గొన్నారు. మండల పరిధిలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర రిజర్వాయర్, పోలేరమ్మ ఆలయం కక్కయ్యస్వామి స్వామి మఠం , మఠానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈశ్వరీ దేవి గుహ, ఈశ్వరీదేవి ఆలయం, అలాగే 15కిలో మీటర్ల దూరంలో ఉన్నటువంటి బ్రహ్మంగారి ప్రియశిష్యుడైన సిద్ధయ్యస్వామిని భక్తులు దర్శించుకున్నారు.ఈ మేరకు మఠంలో పండుగ వాతావరణం నెలకొంది.

బైపాస్‌రోడ్డుకు మోక్షమెన్నడో



బ్రహ్మంగారిమఠం, జనవరి1 (మనం న్యూస్):మండల పరిధిలోని రజక అన్నదాన సత్రం నుంచి పోలేరమ్మ ఆలయం నుంచి బైపాస్ రోడ్డుకు ఇరువైపులా ముళ్ల పొదలు అధికంగా ఉన్నాయని ఏప్రిల్ నెలలో జరగబోయే బ్రహ్మంగారి ఆరాధనలో బాగంగా ఈ రోడు నందు బస్సులు వివిధ వాహనాలలో రాకపోకలు జరుపుతాయని సీపీఎం సీనియర్ నాయకులు బోలా శ్రీరాములు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డు నందు రోడ్డుకు ఇరుపుల ఉన్న కంపచెట్లను తొలగించాలని రాబోయే ఆరాధనోత్సవాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన మనం న్యూస్‌కు తెలిపారు.

ఆదాయం ఎక్కువ అభివృద్ధి శూన్యం

గండిమడుగు పుణ్యక్షేత్రం

గాలివీడు, జనవరి 1, మనం న్యూస్:గాలివీడు మండలంలో వెలిగల్లు గ్రామ పంచాయతీ పరిధిలోని వచ్చిన గండిమడుగు పుణ్యక్షేత్రం అనేక వేల సంవత్సరాలుగా వెలిసిన గండిమడుగు ఉమామహేశ్వరం నందు సంతానం కొరకు ఉద్యోగప్రాప్తి కొరకు గ్రహపీడితల కొరకు అనేక వేలాది మంది భక్తులు ఇక్కడ దర్శనానికి వస్తారు. ఇపుడు నూతన సంవత్సరం సందర్భంగా వేలాది మంది భక్తులు దర్శనానికి వచ్చారు. ఇక్కడున్న పుణ్యక్షేత్రాలు ఉమామహేశ్వరాలయం పాలేటిగంగమ్మ అక్కదేవతలు నాగమ్మ దేవతలు ఆంజనేయ దేవాలయం ఉన్నాయి. ఈ దేవస్థానాలకు ఎక్కువ మంది భక్తులు దర్శనానికి వస్తున్నా ఇక్కడ కనీసం నీటి వసతులు లేదు. ఇక్కడ అనేక పేద ప్రజలు దర్శనానికి వస్తున్నారు. భక్తుల నుంచి కానుకలు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా భక్తులు తమ ఇష్టమైన దైవం కొరకు బంగారు, వెండి బహుమతులు కూడా సమర్పిస్తారన్నారు. ఇపుడు ఆదాయం ఇలా ఉంటే శుక్ర, ఆది, సోమవారాలలో భక్తులు అనేక రాష్ట్రాల నుంచి అనేక జిల్లాల నుంచి వందలాది మంది భక్తులు వస్తున్నారు. ఆదాయం ఎక్కువగా ఉంటే అభివృద్ధి ఎక్కడ ఉంది అని ప్రజలు వాపోతున్నారు. గండిమడుగు ఛైర్మన్ గంగులప్పను మనం విలేకరి ప్రతినిధి వివరణ అడగ్గా ఈ ఆదాయం అంతా ఎండోమెంట్ అందజేస్తామన్నారు. ఈ ఛైర్మన్ చెప్పిన మాటలు మోసపూరితమైన మాటలు అని ప్రజలు తెలిపారు. ఇకనైనా అధికారులు ప్రజలు, ప్రజాప్రతినిధులు కరుణించి ఆలయ అభివృద్ధి వచ్చిన డబ్బులు అభివృద్ధి కొరకై ఖర్చు చేయాలని ప్రజలు విశ్వహిందూ పరిషత్ మండల కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రజలు సుఖశాంతులతో జీవించాలి

మాజీ ఎమ్మెల్యే



బద్వేలు , జనవరి01 (మనం న్యూస్):బద్వేలు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు పరిష్కారమై సుఖశాంతులతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆకాంక్షించారు. జనవరి1ని పురస్కరించుకుని సోమవారం ఆమె స్థానిక టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు , ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చడమే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తోందని, అలాగే నూతన రాజధాని నిర్మాణానికై ముఖ్యమంత్రి పాటుపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికి అన్ని వర్గాల ఉద్యోగ, ప్రజల అవసరాలు తీర్చేందుకు ముఖ్యమంత్రి ఎంతో శ్రమిస్తున్నారన్నారు. అంతేగాక ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని, అర్హులు ఆ ఫలాలు పొందేలా కార్యకర్తలు కృషిచేయాలన్నారు. నేటినుంచి ప్రతివార్డు, మండలాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఉంటుందని ప్రజలు తమ సమస్యలు ఈ కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ కొనసాగుతోందన్నారు. మున్ముందు టీడీపీ ఆధ్వర్యంలో మరిన్ని ప్రజోపకరమైన కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల అవసరాలు తీర్చేందుకు తమ శక్తివంచనలేకుండా కృషిచేస్తామన్నారు. అలాగే ఈ సంవత్సరంలో వర్షాలు బాగా పడి పంటలు పండి రైతులు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్‌బాషా, జిల్లా బీసీ సంఘం మహిళా నాయకురాలు ఝాన్సీ, మైనార్టీ నాయకులు జహంగీర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిటకిటలాడిన నాయకుల కార్యాలయాలు



రాయచోటి, జనవరి 1, మనం న్యూస్:నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డికి శుభాకంక్షలు తెలిపేందుకు టీడీపీ శ్రేణులు, అధికారులు, అభిమానులతో పార్టీ కార్యాలయం కిటకిటలాడింది. జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చమర్తి జగన్‌మోహన్‌రాజు పుష్పగుచ్చాలు అందించి టీటీడీ క్యాలెండర్, డైరీలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ ఆర్ఆర్ సోదరుల నాయకత్వంలో అటు జిల్లా వ్యాప్తంగా, ఇటు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని అన్ని అంశాలలో బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అభిమానులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆర్ఆర్ సోదరులకు పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రమేష్‌రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా కేకును కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి ముస్తాక్‌హుస్సేన్, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎస్‌కె హుస్సేన్, టీడీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత, టీడీపీ నాయకులు మురికినాటి సుబ్బారెడ్డి, మహబూబ్‌అలీ, అశోక్‌కుమార్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకే ప్రజల మద్దతు



సుండుపల్లె, జనవరి 1, మనం న్యూస్:తెలుగుదేశం పార్టీకి ప్రజల మద్దతు పుష్కలంగా ఉందని రాబోవు ఎన్నికలలోపు వంద శాతం సమస్యలు పరిష్కరించి ముందుకు వెళ్లాలని టీడీపీ మండల అధ్యక్షుడు శివారెడ్డి తెలిపారు. సోమవారం స్థానికమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలకు కార్యకర్తలందరూ సిద్ధంగా ఉండాలని ప్రజలే టీడీపీకి బలమని ప్రజల మద్దతును కూడబెట్టుకొని స్థానిక ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే రాజంపేట నియోజకవర్గంలో టీడీపీకి తిరుగులేని మెజార్టీ వస్తుందన్నారు. ఇప్పటికే మండల ప్రజల కోసం 58 కోట్ల రూపాయలతో తాగునీటిని తెప్పించే ప్రయత్నంలో ఎమ్మెల్యే ఉన్నారన్నారు. నేటి నుండి జరగబోయే జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆనందరెడ్డి, ప్రసాదరాజు, మాజీ సర్పంచ్ రమణ, రామచంద్రయ్య, శివరామనాయుడు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విప్ రాక

సుండుపల్లె, జనవరి 1, మనం న్యూస్:మంగళవారం ఉదయం 10 గంటలకు సుండుపల్లె మండలం చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీలో జరిగే జన్మభూమిమా ఊరు కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వెంకటమల్లిఖార్జునరెడ్డిలు పాల్గొంటారని టీడీపీ మండల అధ్యక్షుడు శివారెడ్డి తెలిపారు. అలాగే నేడు ప్రారంభమయ్యే జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధమయ్యాయని ఆయన తెలిపారు.

ప్రసాద్‌బాబు కార్యాలయం వద్ద సందడే సందడి



రాయచోటి, జనవరి 1, మనం న్యూస్:నూతన సంవత్సరం సందర్భంగా గాలివీడు మార్గంలోని టీడీపీ నియోజకవర్గ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు కార్యాలయం వద్ద సందడే సందడి నెలకొని ఉంది. తమ అభిమాన నాయకుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం పుష్పాలతోను, పూలమాలలతోను ప్రసాద్‌బాబును ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

రాంప్రసాద్‌రెడ్డి కార్యాలయం కిటకిట



రాయచోటి, జనవరి 1, మనం న్యూస్: నియోజకవర్గ వైసీపీ నాయకులు మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి కార్యాలయంలో కార్యకర్తలు అభిమానులతో కార్యాలయం కిటకిటలాడింది. పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో గల రాముడు కార్యాలయానికి తరలివచ్చిన కార్యకర్తలు పూలమాలలు, పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన అభిమానుల సమక్షంలో కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయితీ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి



మాధవరెడ్డి

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 01:నాయుడుపేట కేంద్ర సహకార బ్యాంకు సొసైటీ పరిధిలో వున్న రైతులు ప్రభుత్వం అందించే రాయితీ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌డిసిసిబి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి కోరారు. సోమవారం ఆయన కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న రైతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. సహకార బ్యాంకుల ద్వారా ప్రభుత్వం రైతులను ఆదుకునేందునకు ఎన్నో రాయితీ పథకాలను ప్రవేశపెట్టినదని ఆయన అన్నారు. సహకార బ్యాంకుల్లో వున్న రాయితీలను రైతులు ఎప్పటి కప్పుడు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. వ్యవసాయ శాఖకు ధీటుగా సహకార బ్యాంకుల్లో ఎరువులను రైతులకు ఇబ్బంది కలగకుండా సిద్ధం చేసివున్నామని ఆయన అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సొసైటీల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. సొసైటీలలోని ఎరువులను రైతులు కొనుగోలు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో రైతులు మంచి పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. అనంతరం నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలాల నుంచి రైతులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున కలికి మాధవరెడ్డిని పూలమాలలు, శాలలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసల చంద్రయ్య, రామ్మోహన్‌రెడ్డి, బల్లి నాగరాజులతోపాటు రైతులు వున్నారు.

రజకులను విస్మరిస్తే ప్రభుత్వానికి పతనం తప్పదు

• రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్

నాయుడుపేట, మనం న్యూస్, జనవరి 01:
రజకులను తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వం విస్మరిస్తే ఆ పార్టీకి పతనం తప్పదని రజక సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్మూరు రాజశేఖర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకమునుపు రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని ప్రక టించిందన్నారు. అయితే ఆ ప్రకటన మాటలుగానే నిలిచిపోయాయే తప్ప ఆచరణలోకి రాలేదని ఆయన అన్నారు. కాపులను బిసిల్లో చేర్చినట్లు, వాల్మీకిలను ఎస్‌టీలలో చేర్చినట్లు రజకులను కూడా ఎస్సీలలో చేర్చాలన్నారు. అయితే రజకులను ఎస్సీల్లో చేర్చితే షెడ్యూల్డు కులాల్లో వున్న 60 ఉప కులాల్లో రజకులు కూడా కలిసి పోతారని, తద్వారా రజకుల అభివృద్ధి జరగదని ఆయన అన్నారు. కాపుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు రజకుల అభివృద్ధికి ప్రత్యేక కారొపరేషన్ ఏర్పాటు చేయాలని, దీని ద్వారానే రజకులు అభివృద్ధి చెందుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చితే ఎస్సీల్లో వున్న మాల, మాదిగ కులాలకు చెందినవారే అభివృద్ధికి నోచుకోకుండా వుంటే, రజకులు ఎలా అభివృద్ధి చెందుతారని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం అన్ని కులాలకు చెందినవారిని వారి వారి కులవృత్తులను ప్రోత్సహించడంలో రజకులు విస్మరిస్తున్నదని ఆయన అన్నారు. రజకులకు తూతూ మంత్రంగా దోబీఘాట్‌లు నిర్మించేస్తాం.. తద్వారా వారు అభివృద్ధి చెందుతారు అనే మాటలు పక్కనబెట్టి ఆర్థికంగా రజకులను ప్రభుత్వం ఆదుకోవాలని, లేకుంటే రాబోవు ఎన్నికల్లో ప్రభుత్వానికి రజకులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేలుకుని రాష్ట్రంలోని రజకులను ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

'జన్మభూమి - మాఊరు'పై సమావేశం



సూళ్లూరుపేట టౌన్, మనం న్యూస్, జనవరి 01:సూళ్లూరుపేట టౌన్ మున్సిపాలిటీ పరిధిలోని రోటరీ హాల్‌లో నేటి నుంచి జరుగనున్న జన్మభూమి- మాఊరుపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, హౌసింగ్ అధికారులు, మెప్మా అధికారులు, జన్మభూమి సభ్యులు, అంగన్‌వాడీ సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. నేటి నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మావూరు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 1,2 వార్డులలో రేడియో రూమ్ ప్రాంతం, అదే రోజు మధ్యాహ్నం రాఘవాయపేట స్కూల్‌లో, 3వ తేదీ 5, 6 వార్డులకు రాజీవ్‌నగర్ స్కూల్, అదే రోజున 7, 8 వార్డులకు బాబూజీ కాలనీ, తేజా స్కూల్, 4వ తేదీన 9, 10 వార్డులకు బాబూజీ కాలనీ ఎలిమెంటరీ స్కూల్‌లో, అదే రోజు మధ్యాహ్నం కచ్చేరి వీధిలో ఎలిమెంటరీ స్కూల్‌లో, 5వ తేదీన 13, 14, 17 వార్డులకు జడ్పీ బాలికల హై స్కూల్‌లో, అదే రోజు మధ్యాహ్నం సూల్లూరు ఏరియా కమ్యూనిటీ హాల్‌లో, 6వ తేదీన 18, 20 వార్డులకు మన్నార్ పోలూరు దేవాంగవీధి ఎలిమెంటరీ స్కూల్‌లో, 10వ తేదీన 19,21 వార్డులకు మన్నార్‌పోలూరు న్యూ కాలనీ ఎలిమెంటరీ స్కూల్‌లో, 11వ తేదీన 22, 23 వార్డులకు స్త్రీ స్వశక్తి భవన్, గాండ్లవీధిలో జరుగునని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలపై అర్జీలు ఇవ్వవచ్చునని తెలిపారు. కొత్త పెన్షన్లు కోసం, కుళాయిల కోసం అర్జీలు ఇవ్వవచ్చునని తెలిపారు. 11వ తేదీన బ్యాంకు రుణం కోసం అర్జీలు పెట్టుకున్న వారికి బ్యాంకు అధికారులచే చెక్కులు ఇవ్వబడునని తెలిపారు. హౌసింగ్ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలు పక్కా గృహాల కోసం పెట్టిన అర్జీలను పరిశీలించి 975 మందికి రుణాలు మంజూరైనట్లు, వారు సంక్రాంతి పండుగ తర్వాత పనులు ప్రారంభించవచ్చునని తెలిపారు. ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి మాటాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ జన్మభూమి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. జన్మభూమి- మావూరు కార్యక్రమానికి అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించాలి

• వైఎస్‌ఆర్‌సిసి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి

పెళ్లకూరు, మనం న్యూస్, జనవరి 01:
నేటి నుంచి 11వ తేదీ వరకు మండలంలో జరుగనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని బహిష్కరించాలని వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం తెలుగుదేశం పార్టీవారికే ఉపయోగపడుతుందని, సామాన్య ప్రజానీకానికి దీని వలన ఒరిగేదీ ఏమీ లేదన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో మండలంలో జరుగనున్న జగన్ పాదయాత్రనే విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నెల్లూరు

హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ ఛైర్మన్ మునిచంద్ర

పెళ్లకూరు, మనం న్యూస్, జనవరి 01:
పెళ్లకూరు ప్రభుత్వ వైద్యశాలలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ మునిచంద్ర అధ్యక్షతన సోమవారం సమావేశం జరిపారు. ఈ సమావేశంలో గత ఏడాది హాస్పిటల్ పనితీరును సమీక్షిస్తూ నూతన సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాన్ని నిర్దేశించారు. ఈ సమావేశంలో డాక్టర వికాస్ మాట్లాడుతూ సోమవారం నుంచి కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన (పిఎంఎంవివై) అనే పథకం ద్వారా మొదటిసారి గర్భం దాల్చిన మహిళలకు మూడు విడతలుగా రూ.6 వేలు ప్రోత్సాహక నగదు బహుమతి ప్రకటించారని, ఈ అవకాశాన్ని ప్రతి గర్భవతి వినియోగించెఉకోవాలని కోరుతూ మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇతర వివరాలను ఎఎన్‌ఎంల ద్వారా తెలుసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఛైర్మన్ మునిచంద్ర, డాక్టర్ వికాస్, మెడికల్ సూపర్‌వైజర్ భాస్కర్, ఫార్మాసిస్ట్ శ్రావణ్, మండల ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

సూళ్లూరుపేట టౌన్, మనం న్యూస్, జనవరి 01:
సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రుక్మిణీ సమేత పాండురంగ దేవస్థానంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్యాలెండర్ విరాళ దాతలు చెంబేటి రామ్మూర్తి, రేణుక, ఆలయ ధర్మకర్తలు ఎం. బాలసుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు దేవేంద్రశెట్టి, కొండూరు రత్నం శెట్టి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

జన్మభూమి-మావూరును విజయవంతం చేయండి

మర్రిపాడు, మనం న్యూస్, జనవరి 01:
మర్రిపాడు మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుగుదేశం మండల కన్వీనర్ శాకమూరి నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేదీన మర్రిపాడు మండల పరిధిలోని సింగనపల్లి, చాగోలు, పొంగూరు కండ్రిక, 3వ తేదీన నాగినేనిగుంట, బ్రాహ్మణపల్లి, బూదవాడ, 4వ తేదీన కంపస ముద్రం, ఏపిలిగుంట, పల్లవోలు, 5వ తేదీన తెగళ్లపాడు, చేతిగుంట, ఇర్లపాడు, 6న చిలకపాడు, అల్లంపాడు, బీమవరం, 7వ తేదీన రామనాయుడుపల్లి, పడమటినాయుడుపల్లి, 8న చినమాస నూరు, డిసి.పల్లి, 9న పొంగూరు, ఖాదర్‌పూర్, 10న నందవరం, చుంచులూరు, 11న మర్రిపాడు మండలంలో 10 రోజులపాటు ప్రతి పంచాయతీకి సంబంధిత అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వస్తారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

పెళ్లకూరు, మనం న్యూస్, జనవరి 01:
మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్ఐ సయ్యద్ మహ్మద్ హనీఫ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా, గుట్కా, కోడి పందాలు, బెల్టుషాపులు తదితర అనైతిక కార్యక్రమాలను గురించి సమాచారం ఇచ్చిన వారిని గోప్యంగా వుంచుతామని, అక్రమార్కులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నెల్లూరు

మ్యూజికల్ నైట్ నిర్వాహకులు అరెస్ట్

ఓజిలి, మనం న్యూస్, జనవరి 01:మండలంలోని చిలమాన్‌చేను గ్రామ పరిధిలోని ఒక తోటలో మ్యూజికల్ నైట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న ఆర్కెస్ట్రా బృందాన్ని ఓజిలి పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. చిల్లకూరు, ఓజిలి మండలాల పరిధిలోని ఒక రొయ్యల ఫ్యాక్టరీ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకుగాను వైజాగ్, నెల్లూరులకు చెందిన ఆరుగురు యువతులు, 16 మంది యువకులు కలిగిన బృందాన్ని ప్రభుత్వ అనుమతి లేకుండా మ్యూజికల్ నైట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పోలీసులు ఈ బృందాన్ని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు ఓజిలి ఎస్‌ఐ విజయకుమార్ స్థానిక విలేకరులకు తెలిపారు.

నేడు పెల్లేరు, ఆదూరుపల్లిలో జన్మభూమి

– హాజరు కానున్న మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే

చేజర్ల, మనం న్యూస్, జనవరి 01:చేజర్ల రూరల్ మండలం పెల్లేరు, ఆదూరుపల్లిలో మంగళవారం జన్మభూమి–మావూరు కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ తెలిపారు.పెల్లేరులో ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ఆదూరుపల్లిలో జరుగుతుందని తెలిపారు. మాజీ మంత్రివర్యులు, ఆత్మకూరు టీడీపీ ఇన్‌చార్జ్ ఆనం రామనారాయణరెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డిలు హాజరు కావడం గమనార్హం.

వైఎస్‌ఆర్‌సిపి శ్రేణుల్లో ఆనందోత్సాహాలు

ఆత్మకూరు, మనం న్యూస్, జనవరి 01:నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నూతన సంవత్సర శుభ సందర్భంగా ప్రజలందరూ , పార్టీ నాయకులు, కార్యకర్తలు సుఖసంతోషాలతో వుండాలని, అందరికీ న్యూ ఈయర్, సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేస్తున్నాని తెలిపారు.

నేటి నుండి జన్మభూమి– మావూరు

–జిల్లా కలెక్టర్ ఆర్. ముత్యాలరాజు

నెల్లూరు (కలెక్టరేట్), మనం న్యూస్, జనవరి 01:5వ విడత జన్మ భూమి– మావూరు కార్యక్రమం సందర్భంగా ఈ నెల 2 నుండి 11వ తేదీ వరకు స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాంస్క ృతిక కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ ఆర్. ముత్యాలరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశాలతోపాటు సాయంత్రం 6 గంటలకు సాంస్క ృతిక కార్యక్రమాలు జరుగుతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

శ్రీ సాయినాథుని ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు

నాయుడుపేట,మనం న్యూస్, జనవరి 01:నాయుడుపేట పట్టణం బ్రాహ్మణవీధిలో వెలసియున్న శ్రీ సాయినాథుని ఆలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు.సాయినాథుని దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఈ ఏడాది సకల శుభాలు కలిగేలా పూజలు నిర్వహిం చారు. అనంతరం భక్తలకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ ఛైర్మన్ కోటూరు సాయిరాం ప్రసాద్,ఆలయ అర్చకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం

సూళ్లూరుపేట రూర ల్, మనం న్యూస్, జనవరి 01:పట్టణంలోని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వేలాది మంది భక్తులు విచ్చేశారు.అందరూ భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.ఆలయంలో అమ్మవారి గుడిలో పుష్పాలంక రణలతో శోభాయమానంగా అ లంకరించారు.ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, ఇఒ,ఆలయ పాలక మండలి సభ్యులు పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. కొండేపాటి గంగాప్రసాద్ అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు ఆకుతోట రమేష్, శ్రీనివాసులురెడ్డి, యానాటి గోపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు మీజూరు రామకృష్ణారెడ్డి, కలత్తూరు కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి పరివర్తనతో ఉన్నత జీవనంవైపు సాగుదాం..

– నగర మేయర్ అబ్దుల్ అజీజ్





నెల్లూరు (కార్పొరేషన్), మనం న్యూస్, జనవరి 01:మంచి పరివర్తన కలిగి నూతన ఏడాదిలో ఉన్నత జీవనం సాగించే దిశగా అందరూ ఆలోచనలు చేయాలని నగర మేయర్ అబ్దుల్ అజీజ్ కోరారు. ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని నగర ప్రజలకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక హరనాథపురంలోని మేయర్ నివాసంలో వివిధ డివిజన్ల నుంచి ప్రజలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అధికారులు, కార్పొరేటర్లు, కార్మికులు, నాయకులు మేయర్‌ను సోమవారం కలిసి న్యూఈయర్ విషెస్ ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే శ్రద్ధ, ఆసక్తిని కనబరచి సబ్జెక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా మేయర్ అల్లీపురంలోని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను స్థానిక నారాయణ ఆసపత్రిలో ప్రాంగణంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరంలో నిరుద్యోగులను మోసం చేసిన చంద్రబాబు

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు విమర్శ

రైల్వే కోడూర జనవరి 1 మనం న్యూస్ : ముందుగానే అనుకున్నట్టుగానే 2018 నూతన సంవత్సరంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేశారని శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు తీవ్రంగా విమర్శించారు. సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టి ఒకరినొకరు తినిపించుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 4 సంవత్సరాలు కావస్తున్నా నిరుద్యోగ భృతీ లేదు. ఇంటికో ఉద్యోగం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరుగుతున్నదే తప్ప నివారణ మార్గాలు చేపట్టలేదన్నారు. 2018 నూతన సంవత్సరంలో నిరుద్యోగ భృతి వస్తుందని ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులకు చంద్రబాబు నిరుద్యోగులను నిరాశ నిస్పృహలకు గురిచేశారన్నారు. గత 2, 3 నెలలుగా నిరుద్యోగ భృతి ఇవ్వడానికి చంద్రబాబు నాయుడు తనయుడు లోకేష్‌బాబు ఆధ్వర్యంలో సుదీర్ఘ చర్చలు జరిపి నిరుద్యోగులకు ఆశలు పురిగొల్పారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ భృతి ఇవ్వడం ఒక్క జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందన్నారు. ఇంక ఎవరి వ్ల కాదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశన్నంటుతున్నా వాటిని అదుపులో ఉంచడంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. పేద, బడుగు, బలహీనవర్గాల వారికి జానెడు ఇంటి స్థలం ఇవ్వలేదన్నారు. ఇంటింటికీ వైఎస్ కుటుంబం కార్యక్రమంలో స్థానికులు మా ఎదుట ఇంటి స్థలం కావాలని విలపించారన్నారు.

ఇంత వరకూ ఇంటి స్థలాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. పేదలకు వ్యవసాయ భూమి కూడా ఇవ్వకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. అదే విధంగా జీఎస్‌టీ పన్నుల భారం వేసి పరిపాలన వ్యవస్థను అస్తవ్యస్థం చేశారని విమర్శించారు. తెలుగు దేశం పార్టీపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. తెలుగు దేశం పార్టీ అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పడమే తప్ప ఒక్కటి కూడా నెరవేర్చలేదని ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలే తెలుగు దేశానికి చివరి ఎన్నికలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు అనుచరులు, అభిమానులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సుధాకర్ రాజు, మండల నాగేంద్ర, సీహెచ్ రమేష్‌బాబు, జెడ్పీటీసీ మారెళ్ళ రాజేశ్వరి, సియ్యవరం చెంచురెడ్డి, పర్వత విజయ్ కుమార్‌రెడ్డి, పర్వత నరసింహ్మారెడ్డి, సుదర్శన్ రాజు, కోడూరు సుబ్రమణ్యం, ఆవుల రవి, ఇనమాల మహేష్, రౌఫ్, మండల శివయ్య, హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాసాపేట సర్కిల్ నుంచి నక్కలగండి వరకు డ్రైనేజీ కాలువ నిర్మించాలి

డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా

కడప సిటీ,జనవరి 1 మనం న్యూస్ :నగరంలోని 28వ డివిజన్ లోని మాసాపేట సర్కిల్‌నుంచి నక్కలగండి వరకు డ్రైనేజీ కాలువను వెంటనే నిర్మించాలని డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా జేసీ2 ఇన్‌ఛార్జి కమిషనర్ శివారెడ్డిని కోరారు. 28వ డివిజన్‌లోని మాసాపేట సర్కిల్‌నుంచి నక్కలగండి వరకు డ్రైనేజీ కాలువను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను డిప్యూటీ మేయర్ తెలిపారు. గత 50ఏళ్లుగా సమస్య వున్నా నకాష్ స్మశానం నుంచి పారే డ్రైనేజీ సమస్య గతంలో 2003లోఅప్పటి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఎఫ్‌డీఆర్ నిధులు రూ.42లక్షలు మహిళా జన్మభూమిలో 70:30 నిదులతో రూ.10లక్షలతో కలిపి మొత్తం రూ.52లక్షలు వెచ్చించి డ్రైనేజీ నిర్మాణం చేసినా పనులు సగంలోఆగాయన్నారు.తరువాత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఈ పని పూర్తయితే నగరంలోని 10 డివిజన్లలోడ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించినట్లేనని డిప్యూటీ మేయర్ ఇన్‌చార్జి కమిషనర్‌కు వివరించారు.దేవునికడప రోడ్డు ఆర్అండ్‌బి పరిధిలోకి వస్తుందని వారితో కూడా మాట్లాడి మాసాపేట సర్కిల్ నుంచి నక్కలగండి వరకు డ్రైనేజీ నిర్మాణం చేపడితే బాగుంటుందన్నారు. ఈ విషయంగా జేసీ2 స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు డిప్యూటీ మేయర్ తెలిపారు.

టిడిపి గల్లా యువసేన క్యాలెండర్ల ఆవిష్కరణ



చంద్రగిరి, జనవరి 01, మనం న్యూస్ : చంద్రగిరి మండలం, తెలుగుదేశం పార్టీ నాయకుడు, యువత వ్యవస్థాపక అధ్యక్షుడు సక్కూరు ధనంజయరెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన క్యాలెండర్‌ను మాజీ మంత్రి గల్లా అరుణకుమారి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని, నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఏడాది ఎన్నికల సంవత్సరంగా గుర్తు పెట్టుకొని ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కష్టపడాలన్నారు. కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అండగా ఉంటానని, అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మాజీ మంత్రివర్యులు గల్లా అరుణకుమారి నూతన సంవత్సరం కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో గొప్పగా నిర్వహించాలి

జిల్లా ఇన్‌చార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కడప కలెక్టరేట్, జనవరి 1 మనం న్యూస్: 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంపై ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సభా భవనంలో కలెక్టర్ టి.బాబురావు నాయుడు అధ్యక్షతన జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మండల నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రారంభంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజయవాడ నుండి టెలిఫోన్ ద్వారా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముందుగా జిల్లాలోని అధికారులందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని పండుగవాతావరణంలో గొప్పగా నిర్వహించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో, అవసరమైన సమాచారంతో అధికారులు జన్మభూమి కార్యక్రమానికి వెళ్లి విజయవంతం చేయాలన్నారు. పింఛన్లు, రేషన్ కార్డు నిమిత్తం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హుల జాబితాలను ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వం పంపుతోందన్నారు. ఆ జాబితాను ఆయా గ్రామ సభలలో ప్రజలకు తెలియజేయాలన్నారు. జనవరి 2 నుండి 11 వరకు గ్రామ పంచాయితీ, వార్డు స్థాయిలో రోజువారీ జన్మభూమి కార్యక్రమంలో చర్చించుటకు ప్రభుత్వం 10 అంశాలను సూచించడం జరిగిందని, ఆయా అంశాలపై అన్ని గ్రామసభల్లో ఫలవంతమైన చర్చలు జరిగేలా అధికారులు చొరవ చూపాలన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం విజయవంతానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఇన్‌ఛార్జ్ మంత్రి పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పంచాయితీ, వార్డు స్థాయిలో రోజువారీ చర్చించాల్సిన అంశాల వివరాలు 2.1.2018న సంక్షేమం, అభివృద్ధి, 3వ తేదీ ఆరోగ్యం, ఆనందం, 4వ తేదీ స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, 5న విద్యావికాసం, 6వ తేదీ మౌలిక సదుపాయాలు, 7వ తేదీ సహజ వనరులు, అభివృద్ధి, 8న వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధి, 9న సుపరిపాలన, టెక్నాలజీ వినియోగం, 10న విజయస్వర్ణాంధ్ర ప్రదేశ్, 11న ఆనందలహరి అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు సభా భవనంలో జరిగిన సమావేశంలో వివరించడం జరిగింది. కలెక్టర్ బాబురావు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని అధికారులు బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలన్నారు. జన్మభూమి కార్యక్రమానికి వెళ్లే ముందుగా కార్యక్రమం ముందు రోజు, కార్యక్రమం జరిగే రోజు, కార్యక్రమం ముగిశాక, తరువాత రోజు ఏమి చేయాలన్నదానిపై అధికారులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామసభలకు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలన్నారు. గత 3 సంవత్సరాల కాలంలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. అలాగే జనవరి నెల 21, 22, 23 తేదీలలో మూడు రోజుల పాటు జిల్లాలో నిర్వహించనున్న గండికోట ఉత్సవాల నిమిత్తం వివిధ కమిటీల ఏర్పాటు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలు ఏర్పాట్లపై పవర్ పాయింట్ ద్వారా టూరిజం రీజనల్ డైరెక్టర్ గోపాల్, ఇన్‌ఛార్జ్ టూరిజం అధికారి విజయ్ కుమార్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ జేసీ, జేసీ2, సీపీఓ, డిఆర్‌డిఏ, డ్వామా పీడీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్‌డీఓలు, మునిసిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

సీమ సంస్కృతిని అవమానిస్తే ఊరుకోం

వర్మ దాడి వెనుక రాజకీయ కుట్ర సమావేశంలో పలువురు వక్తలు

కడప కల్చరల్, జనవరి 1 మనం న్యూస్ : రాయలసీమ సంస్క ృతిని అవమానించే విధంగా దర్శకుడు చేస్తున్న దాడిని చూస్తూ ఊరుకోమని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్యరాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఇటీవల రాంగోపాల్‌వర్మ కడప జిల్లా చరిత్రపై తీసిన వెబ్‌సిరీస్‌ను వ్యతిరేకిస్తూ కొండూరు పిచ్చమ్మవెంకటరాజు స్మారక సంస్థ అధ్యక్షులు కొండూరు జనార్ధన్‌రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు ఎలమర్తి మధుసూదన్‌అధ్యక్షతన సమావేశం జరిగింది. శనివారం స్థానిక సీపీబ్రౌన్ గ్రంథాలయంలో సమావేశం జరిగింది. ముందుగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజానికి అవసరమైన అంశాన్ని జోడించి సినిమాలు తీయాలన్నారు. కడప జిల్లా వాసులు నరహంతకులుగా చూపించడం సినీ పరిశ్రమ పెద్దలకు తగదన్నారు.గతంలో ఎఎన్‌ఆర్, ఎన్టీఆర్ వంటి అగ్రనటులు ఎన్నో కుటుంబ కథాచిత్రాలు తీసి ప్రజలను మెప్పించారన్నారు. నాటి కవులు, కళాకారులు లేకపోవడంతో కొంతమంది సీమపై అవగాహన లేని వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. పర్యాటక వారసత్వ పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దవటం సీతారామయ్య మాట్లాడుతూ జిల్లాలో మంచినీరు అడిగితే మజ్జిగ ఇచ్చే సంస్క ృతి వుందన్నారు. జిల్లాకు చరిత్ర వుందని మంచిని గుర్తించకుండా చెడును చిత్రీకరించడం దుర్మార్గమన్నారు. జిల్లాలోని బుడ్డా వెంగల్‌రెడ్డి వంటి దానకర్ణుడు వున్నారనే విషయం మరువరాదన్నారు. దాదాఫాల్కే అవార్డు పొందిన వ్యక్తులు జిల్లాకు చెందినవారేనన్నారు. అలపర్తి పిచ్చవొదరి మాట్లాడుతూ జిల్లా వాసులు ఇతరులను అన్న, అక్కడ, అమ్మ సంబోదిస్తారని ఏదైనా నిర్మొహమాటంగా చెప్పే అలవాటు కడప జిల్లా ప్రజలకు వుందన్నారు. జేవీవీ నాయకులు మాట్లాడుతూ వర్మ తీసిన సిరీస్‌ను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. వర్మ సీమపై చేస్తున్న దాడి వెనుక రాజకీయ కుట్ర దాగి వుందన్నారు. జిల్లాను రాజకీయంగా అణగదొక్కాలనే ఈ సినిమాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. గతంలోజరిగిన సంఘటనలు చూపిస్తూ నేడు అలా జరుగుతున్నట్లు చెప్పడం బాధాకరమన్నారు. ప్రస్తుతం కక్షలకు దూరంగా వున్నారన్నారు. సమావేశంలో చరిత్ర అధ్యాపకులు గంగాధర్, రచయితలు పుత్తా పుల్లారెడ్డి, పాలెం వేణుగోపాల్, పవన్‌కుమార్, కేవీ రమణారెడ్డి, జ్యోతి జార్జి, చింతకుంట శివారెడ్డి, నాగేశ్వరరెడ్డి, వెంకటేశ్వరాచారి, కోటేశ్వరరావు, కరీముల్లా మాట్లాడుతూ వర్మ లాంటి సినీ పెద్దలు సీమపై చేస్తున్న దాడి విషయంగా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మేధావులు ముందుకు రావాలన్నారు. సీమ సంస్క ృతిని కాపాడుకునేందుకు పోస్టుకార్డు ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు.

అధికారులు ఇష్టంతో పనిచేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయి

కలెక్టర్ బాబురావునాయుడు

కడప కలెక్టరేట్, జనవరి 1 మనం న్యూస్: పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం జన్మభూమి అని కలెక్టర్ బాబురావునాయుడు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సభాభవనంలో కలెక్టర్ బాబురావునాయుడు, జిల్లా అధికారులు, తాహసీల్దార్లు, ఎంపీడీవోలు,ప్రత్యేకాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం జన్మభూమి కార్యక్రమమన్నారు. ప్రత్యేకశ్రద్ధతో జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండలాధికారులందరు టీమ్‌గా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లే ముందుగా కార్యక్రమం ముందు రోజు జరిగేరోజు ముగిసిన తరువాత ఏమి చేయాలన్నదానిపై అధికారులు తప్పనిసరిగా అవగాహన కలిగి వుండాలన్నారు. గ్రామసభలకు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలన్నారు. గత మూడేళ్లలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి ప్రజలకు వివరించాలన్నారు. గ్రామసభల ఏర్పాటుకు నిధులు ఇస్తామని కార్యక్రమాన్ని బాగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బెస్ట్ ప్రాక్టీస్‌ను గ్రామసభల్లో వివరించాలన్నారు. ఆస్తుల పంపిణీ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా వుండాలన్నారు. 3న పులివెందులలోజరిగే జన్మభూమిలో ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. జన్మభూమిలో నిర్లక్ష్యం వహించి సరిగా విధులు నిర్వహించని అధికారుల వివరాల గురించి ప్రభుత్వం ఇంటలిజెన్స్ ద్వారా నివేదికలు తెప్పించుకుంటామన్నారు.

చివరగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక తపన, కల్పన, ఆలోచనా స్ఫూర్తితో ప్రజలపై ప్రేమానురాగాలు, ఇష్టంతో పనిచేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయన్నారు. జన్మభూమిని విజయవంతం చేసి జిల్లా మంచి పేరు తేవాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆదేశాల మేరకు జనవరి 21, 22, 23తేదీలో మూడురోజుల పాటు నిర్వహించనున్న గండికోట ఉత్సవాల నిమిత్తం వివిధ కమిటీ ఏర్పాటు చేసే కార్యక్రమాలు తీసుకుంటున్న చర్యలు, ఏర్పాట్లపై పవర్‌పాయింట్ ద్వారా టూరిజం రీజనల్ డైరెక్టర్ గోపాల్, ఇన్‌చార్జి టూరిజం అధికారి విజయకుమార్‌లు వివరించారు. సమావేశంలో ఇన్‌చార్జి జేసీ, జేసీ2 శివారెడ్డి, సీపీవో తిప్పేస్వామి, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, డ్వామాపీడీ హరిహరనాథ్, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, కమిషనర్లు, తాహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల నియోజకవర్గ ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

మొబైల్ మోజులోపడకండి....

సీఐ కె.సాయినాథ్

రైల్వేకోడూరు, జనవరి 1 మనం న్యూస్ : విద్యార్థినీ, విద్యార్థులు తమ భవిష్యత్తును పాడుచేసుకోకండి, మొబైల్ మోజులో పడి వికృత చేష్టలకు పాల్పడితే కేసులు నమోదైతే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అనర్హులవుతారని, ఈ విషయాన్ని మర్చిపోవద్దని సీఐ కె.సాయినాథ్ పేర్కొన్నారు. శ్రీసాయి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు చేసే పనులను పోలీసులు చూడలేదని తక్కువ అంచనా వేయవద్దు. ఇవి కనిపించవులే అని అనుకోవద్దు, సీసీ కెమెరాల ద్వారా దొరికిపోతారన్నారు. కార్యకలాపాల వివరాలన్నీ రహస్యంగా పోలీసులకు అందుతాయన్నారు. గత సంవత్సరం 31 డిసెంబర్ 2016న రాత్రి రాజంపేట రైల్వే స్టేషన్ సమీపంలో రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఒకే ఒక కొడుకును అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు ఇప్పటికీ కోలుకోలేదన్నారు. మాకు జరిగిన తీవ్ర క్షోభ మరో తల్లిదండ్రులకు జరగకూడదని రాజంపేట డిఎస్పీ దృష్టికి తీసుకుపోయారంటే ఒక సారి విద్యార్థినీ, విద్యార్థులు కూడా ఆలోచన చేయాల్సిన విషయమన్నారు. కనుక అల్లరిపనులకు పాల్పడకుండా 31 రాత్రి సంతోషంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలన్నారు. 18 సంవత్సరాలలోపు ఉన్నవారు బైకులు నడపరాదన్నారు. ఎస్సై పసుపులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి అతి వేగంగా డ్రైవింగ్ చేయడం మానుకోవాలన్నారు. ఉత్సాహానికి పోయి రకరకాల వికృతచేష్టలు చేస్తే తాటతీస్తామన్నారు. ప్రతీ డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మోటారుబైకు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఎలాంటి అలజడులు చేయకుండా ప్రశాంతంగా, సంతోషంగా కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలన్నారు. రికార్డింగ్ డ్యాన్స్ నిర్వహించరాదన్నారు. సాయి డిగ్రీ కళాశాల అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ పోలీసుల కృషి వలన రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. పోలీసుల సేవలు మరవలేనివన్నారు. శ్రీసాయి డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపక బృందం, పోలీస్ కానిస్టేబుల్ రెడ్యా నాయక్, మహిళా కానిస్టేబుల్ రేవతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహి చంద్రబాబు

కడప సిటీ, జనవరి 1 మనం న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమలో ఉండి కూడా రాయలసీమ ద్రోహిగా చరిత్రలో నిలబడతారని వైఎస్ఆర్ సీపీ రైతు జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా జలాలు రాయలసీమతో పాటు ముఖ్యంగా వైఎస్ఆర్ జిల్లాకు నీరు రావడం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పుణ్యమేనని అన్నారు. గతంలో 1983 నుండి 2004 వరకు 20 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన తెలుగు దేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏ ఒక్కరు కూడా జీఎన్ఎస్ఎస్‌ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గతంలో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు 1997 సంవత్సరంలో జీఎన్ఎస్ఎస్ మీద కృష్ణ స్వామి కమిటీ వేయటం జరిగిందన్నారు. ఆ కమిటీ నివేదిక జీఎన్ఎస్ఎస్ సాధ్యపడదు, అసాధ్యమని నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. అదే ముఖ్యమంత్రి నీరు ఏమైనా గుట్టలు, మిట్టల మీద నీరు పారతాయా అని అవహేళన చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడన్నారు. గండికోట అంతర్భాగమైన వామికొండ, సర్వరాయ సాగర్, పైడిపాలెం, చిత్రావతి, మైలవరం, కృష్ణా జలాలు వచ్చాయంటే అది వైఎస్ఆర్ పుణ్యమేనని, వైఎస్ఆర్ జలయజ్ఞంలో 90 శాతం పనులు పూర్తి చేసుకుని మిగిలిన 5 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, మీరు 5 శాతం పనులు 4 సంవత్సరాలు పూర్తి చేసి మేము నీళ్ళు తీసుకువచ్చామని ప్రచారం ఫోటోలకు ఫోజులు ఇవ్వటం, నీళ్ళ రాజకీయం చేయటం, ప్రజలు అంతటా గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వల్లూరు శివకుమార్ రెడ్డి, చీర్ల సురేష్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ రవి, సర్పంచ్‌లు ప్రభాకర్ రెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాటివాలేసాహెబ్ దర్గా ఉరుసు

కడప కల్చరల్,జనవరి 1 మనం న్యూస్ : నగరంలోని ఐటీఐసర్కిల్ ఖాదర్‌పేటలో వెలసిన హజరత్‌ఖాజా అలిషా దర్గా ఉరుసు ఉత్సవాలు జరిగాయి. పీఠాధిపతి హజరత్ షేక్ సయ్యద్ అబ్దుల్ గఫూర్ షా ఖాద్రి పూలచాదర్ సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ చైర్మన్‌అమీర్‌బాబు, పీఠాధిపతి తనయుడు డాక్టర్ మహ్మద్ అన్సారీ గఫూర్, డాక్టర్ మహ్మద్ అషహరి గఫూర్ దర్గాకమిటీ సభ్యులు మహ్మద్ అలీముద్దీన్, యాసుఫ్, సలీం, సీఎస్ నాసర్‌అలీ, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిలివేటికి ఘన సన్మానం



సూళ్లూరుపేట,రూలల్,మనంన్యూస్,జనవరి01ఃనూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీచేశారు. అభిమానులు ఎమ్మెల్యేను పూలమాలలతో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన అభిమానులకు విందు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు కలత్తూరు శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు షేక్ షమీమ్, రాజసులోచనమ్మ, అధికారిక హోదా సభ్యులు వెల్తూరు సుకుమార్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, యూత్ బిజ్జమల నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రంగస్థల కళారూపాలకు చేయూత నివ్వాలి



తిరుపతి టౌన్,జనవరి 01, మనం న్యూస్ః రాయలసీమ రంగస్థలి తిరుపతి ఛైర్మన్ గుండాలగోపీనాథ్‌రెడ్డి, కార్యదర్శి కె యన్. రాజా మరియు కళాకారులు కలసి చిత్తూరు యం.పి. డా।। శివప్రసాద్, తిరుపతి ఎమ్మెల్యే యం. సుగుణమ్మలకు నూతన సంవత్సర (ఆంగ్ల) శుభాకాంక్షలు తెలియచేశారు. రంగస్థల కళారూపాలకు చేయూత నివ్వాలని కోరారు. కళాకారులు మరియు ఆకేపాటి నారాయణ రెడ్డి, ఫణిభూషణ్ రెడ్డి, పగడాల భాస్కర్ రాయల్, మునుస్వామినాయుడు, జయచంద్ర యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఐదో విడత జన్మభూమి మావూరు పటిష్టంగా నిర్వహించాలి

– వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



నెల్లూరు (కలెక్టరేట్), మనం న్యూస్, జనవరి 01ఃరాష్ట్రంలో మంగళవారం నుంచి నిర్వహించే ఐదో విడత జన్మభూమి- మావూరు కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన అంశాలు, గ్రామ, మండల స్థాయి వరకు ఈ నెల 11వ తేదీ వరకు రోజుకో కార్యక్రమం చొప్పున నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం విజయవాడ నుంచి ఐదో విడత జన్మభూమి- మావూరు కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు, హౌసింగ్, మీ కోసం అర్జీలు గురించి సమీక్షించారు. జన్మభూమి కార్యక్రమంలో డబ్బుతో సంబంధం లేని ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించాలన్నారు. జన్మభూమి- మావూరు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం పోస్టర్లను ఆవిష్కరించారు. కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జాయింట్ కలెక్టర్ ఎయండి.

రాజంపేటలో ఘనంగా నూతనసంవత్సర వేడుకలు



పూలబొకేతో ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిఎస్పీ లక్ష్మీనారాయణ

రాజంపేట, జనవరి 1 (మనం న్యూస్)రాజంపేట పట్టణంలో సోమవారం 2018 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బాగంగా రాజంపేట డిఎస్పీ లక్ష్మీనారాయణ ప్రభుత్వ విప్ మేడాకు పూలబొకేతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మార్కెట్ యార్డు ఛైర్మన్ చమర్తి సురేష్ రాజు పూలబొకేతో ప్రభుత్వ విప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జున రెడ్డి చేతులుమీదుగా అర్హులైన లబ్దిదారులకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చంద్రన్న కానుకలు అందజేయడం జరిగింది.





శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, జనవరి 01, మనం న్యూస్ః శ్రీవేంకటేశ్వర స్వామిని పలువురు ప్రముఖులు సోమవారం ఉదయం దర్శించుకున్నారు. ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకునిగ్రీన్ ట్రిబుల్ సభ్యుడు జస్టిస్ నంబియార్, పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయవాది జస్వంత్ సింగ్, శాసన సభ్యులు గంగుల కమలాకర్, తలారీ ఆదిత్య, శ్రీనివాసుల రెడ్డి, జయరాంలు, జ్యోతిలాల నెహ్రూ, ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, డిఐజిలు గట్టంనేని శ్రీనివాస్, ప్రభాకర్, సినీనటుడు సాయికుమార్, తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్, రాజ్యసభ సభ్యులు సుబ్బిరామిరెడ్డి కుమారుడు పింకీ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి టిటిడీ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందచేశారు.











త్వరలో అవినీతి లేని రాజకీయ నాయకుడు

- **మాజీ ఎంపీ చింతామెహన్**

తిరుమల, జవనరి 01, మనం న్యూస్ః రాష్ట్రంలో పెరిగిన అవినీతిని రూపుమాపేందుకు త్వరలో రాజకీయ నాయకుడు రాజకీయ ఆరంగేట్రం చేయనున్నట్లు తిరుపతి మాజీ పార్లమెంటు డాక్టర్ చింతామోహన్ వెల్లడించారు. సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు, నిరుపేదలుఆకలి దప్పులు తీర్చాలని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఆస్తులు, డబ్బులు, వ్యాపార లావాదేవీలు లేని సమర్ధవంతమైన నాయకుడు రాజకీయాల్లోకి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పెనుమార్పులు రాబోతున్నాయని ఈ సందర్భంగా ఆయన ఓ ప్రెస్‌నోట్ సమాధానం ఇచ్చారు.